

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 286 • పేజీలు : 8 • సోమవారం 8 జూలై 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


## ఐదు బ్యాంకులకు ఆర్‌బీఐ జరిమానా



న్యూఢిల్లీ,జూలై 7 : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్‌తో సహా మొత్తం ఐదు బ్యాంకులకు జరిమానా విధించింది. ఆర్‌బీఐ నియమాలను ఉల్లంఘించిన కారణంగా ఈ జరిమానాలు విధించడం జరిగిందని సమాచారం.ఆర్‌బీఐ జరిమానా మిగతా 7లో

## అశ్లీల కంటెంట్‌కు అడ్డుకట్ట

- స్పెయిన్ వినూత్న ఆలోచన



మ్యాడ్రిడ్,జూలై 7 : స్పెయిన్లో అశ్లీల చిత్రాల వీక్షణ అధికమైనట్లు డేల్ ఉనా వులా' అనే స్వచ్ఛంద సంస్థ గుర్తించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. వీక్షించేవారిలో అత్యధికమంది మైనర్లు కావడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీన్ని ఎలాగైనా అడ్డుకొనే దిశగా చర్యలు చేపట్టాలని మిగతా 7లో

## ఉక్రెయిన్ ప్రతిదాడులు

- రష్యాలో పలు ప్రాంతాల్లో ఎమర్జెన్సీ



రష్యా,జూలై 7 : రష్యా చేస్తున్న దాడులను దీటుగా ఎదుర్కొంటున్న ఉక్రెయిన్.. డ్రోన్లు, క్షిపణి దాడులతో విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో ఇటీవల చేసిన డ్రోన్ల దాడితో రష్యాలోని మందుగుండు గోదాముల్లో మంటలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో వారోనెజ్ ప్రాంతంలో పలుచోట్ల అత్యవసర స్థితి విధించారు. ప్రధాని మోదీ రష్యా పర్యటనకు ఒక రోజు మిగతా 7లో





- కిక్కిరిసిన పూరీ వీధులు
- జగన్నాథుడి రథయాత్ర నెలకొన్న కోలాహలం
- రాష్ట్రంతో పాటు దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు

# జగన్నాథుడి రథయాత్ర

పూరీ,జూలై 7 : ఒడిశాలోని పూరీలో విశ్వప్రసిద్ధ జగన్నాథుడి రథయాత్ర కోలాహలం నెలకొంది. ఆ రాష్ట్రంతో పాటు దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో పూరీ కిక్కిరిసిపోయింది. జై జగన్నాథ్, హరిబోల్ నామస్మరణతో అక్కడి వీధులన్నీ మార్మోగుతున్నాయి. రథయాత్ర సందర్భంగా ఆదివారం తెల్లవారుజాము 4 గంటలకు రత్నసింహాసనంపై చతుర్ధామూర్తులు కొలువు దీరారు. అనంతరం జగన్నాథుని నవయవ్వన రూపాలంకరణ జరిగింది. మంగళహారతి, మైలం, అబకాశ, తిలకధారణ, గోపాలవల్లభ సేవల తర్వాత 10 గంటలకు నేత్రోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటలకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్ దేవ్ రథాలపై చెరాపహారా మిగతా 7లో

# ఎపి,తెలంగాణ నాకు రెండు కళ్లు

- ◆ నా విజయానికి తెలంగాణ తెదేపా శ్రేణులు పరోక్షంగా కృషి చేశారు..
- ◆ తెలంగాణ గడ్డపై తెదేపాకు పునర్ వైభవం వస్తుంది..
- ◆ ఎన్టీఆర్ అనేక పరిపాలనా సంస్కరణలు తీసుకొచ్చారు..
- ◆ సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్
- ◆ సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుని అధికారంలోకి వచ్చాం
- ◆ గచ్చిబౌలిలో నిర్వహించిన సభను నేను మరిచిపోలేను
- ◆ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



హైదరాబాద్,జూలై 7 (ఆంధ్రపత్రిక) : ఏపీలో విజయానికి తెలంగాణ తెదేపా శ్రేణులు పరోక్షంగా కృషి చేశారని ఆ పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. తెలంగాణ గడ్డపై తెదేపాకు పునర్ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు అని వ్యాఖ్యానించారు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన మిగతా 7లో

- ◆ ఉత్తరాఖండ్ భారీ వర్షాలు..
- ◆ ప్రమాదకర స్థాయిలో ప్రధాన నదులు
- ◆ రెడ్అలర్ట్ జారీ చేసిన భారత వాతావరణశాఖ
- ◆ భారీ వర్షాలు కారణంగా ఉత్తరాఖండ్ అతలాకుతలం
- ◆ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- ◆ నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షపాతం..

# చార్‌ధామ్ యాత్ర నిలిపివేత



దేహ్రాడూన్,జూలై 7 : దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో భారత వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ మిగతా 7లో



# వాట్సప్‌లో ఫిర్యాదు

- ◆ దివ్యాంగ విద్యార్థుల సమస్యలను పరిష్కరించిన మంత్రి లోకేశ్
- ◆ విద్యార్థుల సమస్య పరిష్కారానికి ప్రత్యేక జీవో విడుదల చేస్తాం

7లో

# రాష్ట్రానికి ప్రయోజనం కలిగేలా వ్యవహరించాలి

- ◆ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి శ్రేణులు వ్యవహరించాలి
- ◆ పవన్‌తో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు భేటీ
- ◆ కూటమి పార్టీ శ్రేణుల్లో ఎక్కడా పొరపచ్చాలు లేకుండా ఉండాలి



అమరావతి,జూలై 7 (ఆంధ్రపత్రిక) : జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు భేటీ అయ్యారు. పవన్ ఆహ్వానం మిగతా 7లో

# నేటి నుంచి అమల్లోకి ఉచితంగా ఇసుక

- ◆ అర్హులు,విధివిధానాలు ఖరారు చేసిన సర్కార్
- ◆ ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించడానికి రంగం సిద్ధం
- ◆ గనుల శాఖకు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు
- ◆ ఒక్కొక్కరికి సగటున 20 టన్నుల ఇసుక మాత్రమే సరఫరా చేయాలి
- ◆ డిపోల్లో ఇసుకను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయం



అమరావతి, జూలై 7 (ఆంధ్రపత్రిక) : ఏపీ ప్రభుత్వం వరుసగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. గత ప్రభుత్వనిర్ణయాల ప్రక్షాళన కొనసాగి స్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన ఇసుక విధానం అమలుకు నిర్ణయించారు. ఇసుక ఉచి తంగా ఇవ్వాలని డిసైడ్ మిగతా 7లో

# అండగా ఉంటాం

- ◆ కార్యకర్తలు,నాయకులు ఎవరూ అధైర్యపడొద్దు..
- ◆ కలిసి కట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది..
- ◆ కూటమి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యతను తాము తీసుకుంటాం..



పులివెందుల,జూలై 7 (ఆంధ్రపత్రిక) : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం కడప జిల్లా పులివెందుల మిగతా 7లో

# బంగాళాఖాతంలో వరుసగా ఆవర్తనాలు



- ◆ ఎపిపై ఆగ్రహంగా బంగాళాఖాతం..?
- ◆ ఈ నెలలోనే మరో రెండు అల్పపీడనాలు..
- ◆ రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం
- ◆ అమరావతి వాతావరణశాఖ అధికారులు వెల్లడి

అమరావతి, జూలై 7 (ఆంధ్రపత్రిక) : గత నెలలో అనుకున్న స్థాయిలో వర్షపాతం నమోదవలేదు. రాష్ట్రమంతటా ఎండలు మండిపోతు న్నాయి. ఇటువంటి తరుణంలో వాతావ రణశాఖ ఆంధ్రప్రదేశ్‌కు చల్లటి శుభవార్తను వినిపించింది. ఈ నెలలో బంగాళాఖాతంలో మిగతా 7లో

# ఎపిలో రైతులకు శుభవార్త



- ◆ ప్రీమియం అందలేదని టీడీపీ ఆరోపణ..
- ◆ సాగు ఖర్చులు తగ్గించే దిశగా అడుగులు
- ◆ బీమాకు వైసీపీ తీసుకువచ్చిన నూతన విధానం కాకుండా గత విధానాన్ని అనుసరించండి

అమరావతి,జూలై 7 (ఆంధ్రపత్రిక) : ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రబాబు ప్రభుత్వం రైతులకు సంబంధించి కీలక నిర్ణయం తీసు కుంది. 2014 నుంచి 2019 వరకు తాము మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# ప్రజానాయకుడు

ప్రజాప్రతినిధులని పిలుచుకొనే వారంతా ప్రజానాయకులు కారు, కేవలం రాజకీయ నాయకులు.వారిలో చాలామంది పేర్లు గుర్తు కూడా వుండవు.కొందరు ముఖ్యమంత్రుల సంగతి కూడా అంతే.ప్రతి సార్వత్రిక ఎన్నికకు మారిపోయే,మరచిపోయే నేతలకు కొదవే లేదు.తెలుగునాడు వరకూ పరిమితమై మాట్లాడుకుంటే కోట్లాది ప్రజల హృదయాలను కొల్లగొట్టి, గుండెగుడిలో నిలిచి వెలిగేవారిలో వై ఎస్ రాజశేఖరరెడ్డి స్థానం సుస్థిరం. టంగుటూరి ప్రకాశంపంతులు,ఎన్టీఆర్ వీరిద్దరి స్థానం అంతకు మించినది. వీరినెవరినీ ఒకరిని ఇంకొకరితో పోల్చలేము. ఈ మూడు భిన్న ధృవాలు, భిన్న నేపథ్యాలు,భిన్న తరాలు. నిన్నటి వరకూ మన మధ్యనే నిలిచి గెలిచిన నాయకుడు వై ఎస్ రాజశేఖరరెడ్డి. ఈ ప్రజానాయకుడు పుట్టి 75 ఏళ్ళు నిండుతున్నాయి. గతించి 15 ఏళ్ళవుతోంది. ఇప్పటికీ ఏదో ఒక సందర్భంలో రాజశేఖరరెడ్డి అనేక రంగాలవారికి గుర్తుకొస్తూ వుంటారు.ముఖ్యంగా పేదప్రజల పెదవులపై ఆ పేరు ప్రత్యేకంగా మెదులుతూ వుంటుంది. రాజకీయ క్షేత్రంలోనూ ఆ పేరు వినపడుతూనే వుంటుంది. దానికి మూలం ఆయన చేసిన మంచి పనులు,పదిమందితో నడిచిన వైనం,నెరపిన స్నేహం. రాజశేఖరరెడ్డి ఏదైనా మాట అన్నాడంటే నూటికి నూరుపాళ్ళు అది నిలబెట్టుకుంటాడని పెద్దపేరు. ఆయన ప్రత్యర్థులు,ప్రతిపక్ష నేతలు కూడా ఆయనలోని కొన్ని లక్షణాలను ఎంతగానో మెచ్చుకుంటారు.నేటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం ఇటీవల రాజశేఖరరెడ్డిని అనేక సందర్భాల్లో తలచుకున్నారు. ఒకప్పుడు వారిద్దరూ మంచి మిత్రులు.తర్వాత జరిగిన పరిణామాల్లో వారిద్దరి దారులు వేరయ్యాయి. ఒకరు అధికారంలో ఉంటే -ఒకరు ప్రతిపక్షం, ఒకరు ప్రతిపక్షంలో వుంటే ఒకరు అధికారపక్షంలో వుండేవారు. వాళ్ళిద్దరి మధ్య రాజకీయంగా ఎన్ని విభేదాలు వున్నప్పటికీ వారి స్నేహం పూర్తిగా పాడైపోలేదు.అ పాత స్నేహపు మధురిమలు కొన్నైనా మిగిలే వున్నాయని చెప్పడానికి చంద్రబాబు కొన్నాళ్ళుగా రాజశేఖరరెడ్డి గురించి చేసిన వ్యాఖ్యలు సరిపోతాయి.వీరిద్దరూ 1978లో మొట్టమొదటిసారిగా శాసనసభ సభ్యులయ్యారు.వారిద్దరి స్నేహం తదాదిగా వికసించి కొంతకాలం భాసించింది. వై ఎస్ ను ప్రజానాయకుడుగా అభివర్ణించే క్రమంలో ఎన్టీఆర్ తో కొన్ని విషయాలలో పోల్చవచ్చు. ప్రజాసంక్షేమం,పేదల పక్షపాతంసామ్యాలుగా,సారూప్యాలుగా చెప్పవచ్చు. పేరు పేరునా పలకరించడం, ఒకసారి పరిచయమైనవారిని ఎప్పటికీ మరచిపోకుండా వుండడం ,స్నేహానికి విలువివ్వడం,ఒళ్ళంతా గుండె చేసుకొని నవ్వడం మొదలైనవి వీరిరువురి మధ్య కొన్ని పోలికలు.ఇద్దరికీ కోపం ఎక్కువే.కాకపోతే రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి పదవిని చేపట్టాక కోపాన్ని చాలా వరకూ నియంత్రించుకున్నారు.కోపం నరాన్ని తెంచుకున్నానని ఆయనే అన్నారు.రాజశేఖరరెడ్డి చిన్నవయస్సులోనే పెద్దపదవులు పొందారు .మొదట్లో ముఖ్యంగా రాజీవ్ గాంధీ బాగా ప్రోత్సహించారు. ఆ తర్వాత సోనియాగాంధీ కూడా ఎంతో విశ్వసించారు. 2004లో,2009లో ఆంధ్రప్రదేశ్ లో వరుసగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటే ఆ మహిమంతా వై ఎస్ దే.2009లో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ ప్రభంజనాన్ని,తెలుగుదేశం పార్టీ ప్రాభవాన్ని తట్టుకొని గెలిచి నిలిచిన ఘనత ఆయనదే.బొటాబొటి మార్కులతో పాస్ అయ్యానని ఆయన వినయంగా చెప్పుకున్నా,కాంగ్రెస్ కు రెండోసారి కూడా గెలుపును అందించి చరిత్ర సృష్టించారు. 60ఏళ్ళ తర్వాత ప్రత్యక్ష రాజకీయాలలో ఉండనని ఆయన ప్రకటించారు. తన అకాల మరణంతో పరోక్షంగా తన మాట నిలబెట్టుకున్న వ్యక్తిగా ప్రజలతో కన్నీరు పెట్టించారు. ఘోరమైన హెలీకాప్టర్ ప్రమాదంలో ఆయన మరణించిన విధానం అందరినీ కలచివేసింది.జనసంద్రమంతా కన్నీటి సంద్రంగా మారింది.రాజశేఖరరెడ్డి మరణం జరిగిన విధానంపై ఇప్పటికీ అనుమానాలు పచ్చిగా వున్నాయి.ఆ కేసు దర్యాప్తుకు సంబంధించి ఇప్పటి వరకూ ఎటువంటి పురోగతి లేదు.అది ముగిసిన అధ్యాయమా?తెరచిన పుస్తకమా? కాలంలోనే తేలాలి. ఇటువంటి నేతలు అకాలంలో మరణించినా ప్రజల హృదయాలలో కలకాలం జీవించే వుంటారు. వై ఎస్ రాజశేఖరరెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని గమనిస్తే ఓటమి ఎరుగని నాయకుడుగా చెప్పవచ్చు. ఆరుసార్లు పులివెందుల నుంచి శాసనసభకు,నాలుగుసార్లు కడప నుంచి లోక్ సభకు ఎంపికై విజయగీతిక వినిపించాడు.జనతా పార్టీ ప్రభంజనాన్ని కూడా తట్టుకొని గెలిచిన వీరుడు. వరుసగా ముగ్గురు ముఖ్యమంత్రులు మారినా మూడు మంత్రిమండళ్ళలోనూ మంత్రి పదవిని దక్కించుకున్నాడు.ఆ తర్వాత చాలాకాలం ఎటువంటి పదవీ వరించలేదు.అయినా సహనంగా వున్నాడు. తమ కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత కుట్రలను ఎదుర్కొని నిలిచాడు. రాష్ట్రంలో వుంటే ప్రమాదమని లోక్ సభకు పంపించినా, పార్టీలోని కొందరు పెద్దలు ఎంతగా ఇబ్బందులకు గురిచేసినా కాంగ్రెస్ ను వీడలేదు.జీవితాంతం కాంగ్రెస్ లోనే ఉన్నారు.ప్రతిపక్షనేతగా శాసనసభలో తన గళాన్ని వినిపించిన తీరు తెలుగువారందరికీ యమ పరిచయం. పల్లెసీమ నుంచి వచ్చినవాడు కదా!పద్యాలను,పద్య పాదాలను,జాతీయాలను,సామెతలను వల్లిస్తూ అసెంబ్లీలో తెలుగుదనం నిండిన గళాన్ని వినిపించేవాడు.పంచెకట్టుతో పదహారణాల ప్రజానాయకుడుగా ప్రజ్వలించేవాడు. తెలుగుదేశం పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేసి కాంగ్రెస్ కు అధికారాన్ని కట్టబెట్టాలని వ్యూహాలు కట్టారు.మండుటెండలో వందల కిలోమీటర్ల పాదయాత్ర చేసి,ప్రజలకు దగ్గరయ్యాడు, పార్టీని అధికారానికి దగ్గర చేశాడు. ముఖ్యమంత్రి కావాలనే చిరకాలపు స్వప్నాన్ని సాకారం చేసుకున్నారు.2004 నుంచి 2009 వరకూ పేద ప్రజారంజక పాలనను అందించారు.పెన్షన్లు,ఫీజు రీఇంబర్స్ మెంట్,ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలు రాజశేఖరరెడ్డిని తిరుగులేని నాయకుడుగా నిలబెట్టాయి.రైతుపక్షపాతిగా వ్యవసాయానికి పెద్దపీట వేశారు, ఉచిత విద్యుత్ అందించారు.సాగునీరు ప్రాజెక్టులు, విద్యుత్ సంస్కరణలు రాజశేఖరరెడ్డికి మంచిపేరు తెచ్చిపెట్టాయి.జలయజ్ఞం చరిత్రకెక్కింది.2009లో అకాలమరణం సంభవించకపోతే మరింత సుదీర్ఘకాలం రాష్ట్రాన్ని పాలించివుండేవారు. రాజశేఖరరెడ్డి జీవించివుంటే ఆంధ్రప్రదేశ్ విడిపోయి వుండేది కాదని ఎక్కువమంది అభిప్రాయం.ముఖ్యమంత్రిగా 5 ఏళ్ళు మాత్రమే పాలించినా, నేతగా ఆంధ్రప్రదేశ్ లో తన పేరు ప్రత్యేకంగా నమోదు చేసుకున్నారు.మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి,నేదురుమల్లి జనార్దనరెడ్డితో పెద్ద యుద్ధమే చేశారు. పీవీ నరసింహారావుతోనూ విభేదాలు వచ్చాయి.రెండుసార్లు ముఖ్యమంత్రిగా,అనేక పర్యాయాలు మంత్రిగా,రెండుసార్లు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా రాణకెక్కారు.1975లో యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా మొదలైన రాజకీయ ప్రస్థానం 2009లో ముఖ్యమంత్రి దాకా అమేయంగా సాగింది. వైఎస్సార్ ప్రజానాయకుడుగా ఎంతో పేరుతెచ్చుకున్నా,మరణానంతరం అవినీతి ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. ఆశ్రిత పక్షపాతం వహించారనే చెడ్డపేరు కూడా వచ్చింది.ఈ ఆరోపణలు, విమర్శలు, వివాదాలు ఎలా ఉన్నపటికీ,ప్రజానేతగా రాజశేఖరరెడ్డి చెరగని, తరగని, తిరుగులేని పేరు తెచ్చుకున్నారు.

# ఓటమి ఎరుగని నాయకుడు

# వై.యస్.రాజశేఖరరెడ్డి



ఓటమి ఎరుగని నాయకుడు. పులివెందు లలో మరో పార్టీని అడుగు పెట్టనీయని నాయకుడు, అయిదేళ్ళ పదవీకాలం ఒక్క రోజు కూడా తగ్గకుండా ముఖ్యమంత్రిగా కొనసాగిన నేత, 1,467 కిలోమీటర్లు ఏకబిగిన పాదయాత్ర చేసి ప్రజల యోగ క్షేమాలు తెలుసుకొన్న ప్రతిపక్షనేత, కాంగ్రెస్ లో వుంటూ కాంగ్రెస్ అధిష్ఠానం సూచనలు పట్టించుకోని ముక్కు సూటి నాయకుడు, ఎన్నికల్లో కాలు పెట్టింది మొదలు మరణించే వరకు ఏదో ఒక సభలో సభ్యునిగా కొనసాగిన నేత డా..రాజశేఖరరెడ్డి. అభిమానులు ఆప్యాయంగా అంటూ పిలుచుకొనే రాజశేఖరరెడ్డి పూర్తి పేరు యెదుగూరి సందింటి రాజశేఖరరెడ్డి కడపజిల్లా, సింహాద్రిపురం దగ్గర్లోని బలపనూరు వీరి జన్మస్థలం, 1949 జూలై 8న జన్మించారు. తల్లి జయమ్మ, తండ్రి రాజారెడ్డి. పులివెందులలోని మిషన్ ఆస్పత్రిలో ఆయన జన్మించారు. తండ్రి రాజారెడ్డి బళ్ళారిలో కాంట్రాక్టరుగా పని చేస్తుండటంవల్ల, రాజశేఖరరెడ్డి పాఠశాల చదువంతా బళ్ళారిలోని సెయింట్ జోన్స్ పాఠశాలలోనే కొనసాగింది. విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాలలో చేరి డిగ్రీ పూర్తి చేశారు. ఉ న్నత చదువులకోసం బళ్ళారి వెళ్ళారు. గుల్బర్గాలోని మహదేవప్ప రాంపూర్ వైద్య కళాశాలలో చేరి వైద్య విద్యను అభ్యసించారు. కళాశాలలో రాజశేఖరరెడ్డి చేరేనాటికి 108 మంది విద్యార్థుల్లో 98 మంది ఆంధ్రులు. ప్రవాస జీవితం గడుపుతున్న ఆంధ్రుల్ని ఒక వేదిక మీదకు తీసుకురావాలని ఆయన అభిప్రాయపడ్డారు, అమలు చేశారు. అపుడే ఆయనలోని నాయకత్వ లక్షణాలు వెలుగు చూశాయి. అనుయాయులను, అనుచరులను, అభిమానులను కూడ గట్టుకొని, తాను ముందుకు నడుస్తూ వారికి మార్గదర్శకుడయ్యారు. న్యాయకత్వం లక్షణాలు రాజశేఖరరెడ్డిలో ఆ రోజుల్లోనే వెలుగు చూశాయి. తన పాకెట్ మనీని తోటి విద్యార్థులకు ఫీజులు చెల్లించటానికి ఖర్చు చేసేవారు. స్నేహితులతో కలిసి కళాశాలలో జరిగే వివిధ రకాల పోటీల్లో పాల్గొనేవారు. భావి జీవితంలో ఆయన మంచి వక్తగా మారటానికి ఆనాటి అలవాట్లు బాగా ఉపకరించాయి. 1972లో గుల్బర్గా విశ్వవిద్యాలయం నుంచి వైద్యశాస్త్రంలో పట్టా అందుకున్నారు. తర్వాత తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో హౌస్ సర్జన్గా పని చేస్తూ హౌస్ సర్జన్ల సంఘానికి అధ్యక్షులయ్యారు. కొద్దిరోజులు జమ్మలమడుగులోని సి.యస్.ఐ. కాంప్లో ఆస్పత్రిలో వైద్యాధికారిగా పనిచేశారు. 1973లో పులివెందులలో తండ్రిపేరిట 20 పడకల ఆస్పత్రి ప్రారంభించి, దానిలో వైద్యునిగా కొనసాగుతూ బీదవారికి ఉచితంగా అందించే విధానం అమలు జరిపారు. కొద్దిరోజులు తర్వాత దాన్ని 70 పడకల ఆస్పత్రిగా పెంచారు. దానిలో ఆధునిక ల్యాబ్లు, ఎక్సరే, ఇ.సి.జి. పరికరాలతోపాటు, మైక్రోస్కోప్, ఆపరేషన్ థియేటర్లు కూడా ఏర్పాటుచేశారు. బడుగు - బలహీన వర్గాల వారికి విద్యా సౌకర్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో 1979లో పులివెందులలో డిగ్రీ కళాశాల, 1980లో పాలిటెక్నిక్ కళాశాలలు ప్రారంభించారు. 1978లో రాజకీయాల్లో ప్రవేశించారు. ప్రధాని కుమారుడు సంజయ్ గాంధీతో సన్నిహితంగా మెలగేవారు. యువజన కాంగ్రెస్లో పదవులు కూడా చేపట్టారు. కొడుకు రాజకీయాల్లోకి వెళ్ళటం తండ్రికి ఇష్టం లేదు. ఆ విషయం ఒకరిద్దరిచేత చెప్పించిన ఫలితం లేకుండా పోయింది. వీరు రాజకీయాల్లో ప్రవేశించిన కొద్దిరోజులకే కాంగ్రెసు పార్టీ రెండు ముక్కలైంది. సంజయ్ గాంధీ ద్వారా, ఇందిరాగాంధీపట్ల మక్కువ పెంచుకున్న రాజశేఖర్ రెడ్డి ఇందిరా కాంగ్రెసులో చేరిపోయారు. 1978లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పులివెందుల నుంచి పోటీచేసి విజయం సాధించారు. ఆ విజయపరంపర జీవితాంతం కొనసాగింది. 1983, 1985ల్లో విజయం సాధించి, హ్యాట్రిక్ వీరునిగా గుర్తింపు పొందారు. 1989 నాటికి రూటు మార్చారు. పార్లమెంటువైపు దృష్టి సారించారు. కడప నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసి, టి.డి.పి. అభ్యర్థి యం.వి. రమణారెడ్డిని 1,66,752 ఓట్ల తేడాతో ఓడించారు. ఐదేళ్ళు పదవీకాలం పూర్తికాకుండా లోక్సభ రద్దు కాకటం, 1991లో మధ్యంతర ఎన్నికలు రావడం జరిగింది. ఈసారీ పోటీ చేసి టి.డి.పి. అభ్యర్థి సి. రామచంద్రయ్యను 4,18,925 ఓట్ల తేడాతో ఓడించారు. 1996లో కూడా కడప నుంచే పోటీచేసి టి.డి.పి. అభ్యర్థి కందుల రాజమోహనరెడ్డి 5,445 కోట్ల స్వల్ప తేడాతో ఓడించారు. లోక్సభ విజయాల్లో కూడా హ్యాట్రిక్ సాధించారు. అక్కడితో సరిపెట్టుకోకుండా 1998లో కూడ పోటీచేసి మళ్ళీ టి.డి.పి. అభ్యర్థి కందుల రాజమోహనరెడ్డి 53,881 ఓట్ల తేడాతో ఓడించారు. మళ్ళీ శాసనసభవైపు దృష్టి సారించారు. 1999 వాటి ఎన్నికల్లో పులివెందుల నుంచి శాసనసభకు పోటీ చేసి టి.డి.పి. అభ్యర్థి సింగిరెడ్డి వెంకట సతీష్ కుమార్ రెడ్డిని ఓడించారు. 2004, 2009ల్లో కూడా టి.డి.పి. అభ్యర్థి సతీష్ కుమార్ రెడ్డిని ఓడించి రెండవసారి హ్యాట్రిక్ వీరునిగా నిలిచారు. రెండుసార్లు అసెంబ్లీకి, ఒకసారి పార్లమెంటుకు హ్యాట్రిక్ విజయాలు సాధించిన ఏకైక నాయకుడు రాజశేఖరరెడ్డి. 1978లో యం.యల్.ఎ.గా గెలిచినపుడు 1980నాటి టంగుటూరి అంజయ్య మంత్రివర్గంలో గ్రామాభివృద్ధిశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 1982నాటి భవనం వెంకట్రామ్ మంత్రి వర్గంలో ఎక్సైజ్శాఖమంత్రిగా పనిచేశారు. 1982లో సెప్టెంబరులో ఏర్పాటైన కె. విజయభాస్కరరెడ్డి మంత్రి వర్గంలో విద్యాశాఖను నిర్వహించారు. మొదటిసారి విజయం సాధించి, మూడు మంత్రివర్గాల్లో కొనసాగారు. 2004లో యం.యల్.ఏ.గా గెలిచిన రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా అధికార పగ్గాలు చేపట్టారు. 2009లో గెలిచినపుడు కూడా ముఖ్యమంత్రిగానే బాధ్యతలు స్వీకరించారు. అదృష్టం కవిసొచ్చి, పరాజయం ఎరుగని రాజశేఖరరెడ్డిని 2009లో దురదృష్టం వెంటాడింది. 2009 సెప్టెంబరు 2న రచ్చబండ కార్యక్రమంలో ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు చిత్తూరు జిల్లాకు, హైదరాబాదు నుంచి బయలుదేరిన డా.. రాజశేఖరరెడ్డిని అకాలమృత్యువు మింగేసింది. వెళుతూ హెలికాప్టరు ప్రమాదంలో మరణించారు. జీవితంలో ఓటమి ఎరుగని డా.. రాజశేఖరరెడ్డి అకాలమృత్యుకోరల్లో ఇరుక్కుని మరణించగా, వారి మృతిదేహం ముక్కలు రెండవ రోజున కనిపించాయి.

దాసరి ఆళ్వారస్వామి

# భారత దేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు



20 వ శతాబ్దపు ఆంగ్లంలో వ్రాసిన అత్యంత ముఖ్యమైన భారతీయ నవలా రచయితలలో రాజారావు ఒకరు. భారత దేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు (1908 - 2006) ఇంగ్లీషులో నవలలు, కథలు వ్రాసి, ప్రపంచ గుర్తింపు పొందారు. రాజారావు 1908, నవంబరు 8వ తేదీన మైసూరు రాజ్యం (ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం) లోని హసన్ పట్టణంలో ఒక స్మార్త బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన వారి తల్లి దండ్రులకు జన్మించిన 9 మంది సంతానంలో పెద్దవారు. ఆయనకు ఏడుగురు చెల్లెల్లు, ఒక తమ్ముడు యోగేశ్వరానంద ఉన్నారు. ఇతని తండ్రి హెచ్.వి.కృష్ణస్వామి హైదరాబాదు లోని నిజాం కళాశాలలో కన్నడ భాషను బోధించేవారు. ఇతని తల్లి గౌరమ్మ ఒక గృహిణి. ఇతడు 4 యేళ్ల వయసులో ఉన్నప్పుడు ఆమె మరణించింది.ఇతడు నైజాం పరిపాలనలో ఉన్న ఆనాటి హైదరాబాదులోని మదరసా - ఎ - ఆలియాలో మెట్రిక్యులేషన్ వరకూ చదివారు. తరువాత తండ్రి పనిచేస్తున్న నిజాం కళాశాలలో డిగ్రీ చదివారు. తరువాత ఇతడు అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఫ్రెంచి అధ్యయనం చేశారు. ఆ తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు, చరిత్రలలో పట్టా పుచ్చుకున్నారు. హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వంచేత 1929లో ఏషియాటిక్ స్కాలర్షిప్ పొంది ఫ్రాన్స్లోని మొపెయి విశ్వవిద్యాలయంలో ఐరిష్ సాహిత్యంపై భారతీయ ప్రభావం అనే అంశంపై అధ్యయనం చేశాడు. 1931లో ఇతడు కేమిల్ మౌలీ అనే ఫ్రెంచి అధ్యాపకురాలిని వివాహం చేసుకున్నారు. 1939 వరకు వీరు కలిసి ఉన్నారు. తరువాత వీరి సంబంధం భగ్నమైంది. ఈ వైవాహిక జీవితం గురించి రాజారావు తన నవల "ది సెర్పెంట్ అండ్ ది రోప్"లో వర్ణించారు. 1939లో ఇతడు భారతదేశం తిరిగి వచ్చారు. 1942లో ఇతడు క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1943-1944లో ఇతడు బొంబాయి నుండి వెలువడిన "టుమారో" అనే పత్రికకు సహ సంపాదకుడిగా వ్యవహరించారు. "శ్రీ విద్యా సమితి" అనే సాంస్కృతిక సంస్థ ప్రారంభానికి ఆయన ముఖ్య కారకులు. ఇతడు "చేతన" అనే మరో సాంస్కృతిక సంస్థతో కూడా అనుబంధాన్ని కలిగి ఉన్నారు. ఇతడు 1966 నుండి 1986 వరకు ఆస్టిన్లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్లో తత్త్వశాస్త్రాన్ని బోధించారు. అక్కడ ఇతడు బోధించిన వాటిలో మార్క్సిజం నుండి గాంధీయిజం దాకా, మహాయాన బౌద్ధము, భారతీయ తత్త్వము, ఉపనిషత్తులు మొదలైనవి ఉన్నాయి. 1965లో ఇతడు అమెరికన్ రంగస్థల నటి కేథరిన్ జోన్సను వివాహం చేసుకున్నారు. వారికి క్రిస్టఫర్ రామారావు అనే ఒక కుమారుడు కలిగారు. 1986లో ఆమెకు విడాకులు ఇచ్చి సూసన్ వాట్ను మూడవ వివాహం చేసుకున్నారు. సూసన్ 1970లో టెక్సాస్ యూనివర్సిటీలో ఇతని శిష్యురాలు. అయన తన రచనా వ్యాసంగంపు తొలిదశలో ఫ్రాన్సు దేశంలో ఫ్రెంచి, ఇంగ్లీషు, కన్నడ భాషలలో కథలు వ్రాశాడు. 1939లో ఛేంజింగ్ ఇండియా అనే సంకలనానికి సంపాదకునిగా, విదర్ ఇండియా అనే పుస్తకాన్ని ఇక్బాల్ సింగ్తో కలిసి సహ సంపాదకునిగా ప్రచురించారు. జవహర్లాల్ నెహ్రూ వ్రాసిన సోవియట్ రష్యా సమ్ రాండమ్ స్కెచెస్ అండ్ ఇంప్రెషన్స్ అనే పుస్తకానికి సంపాదకుడిగా ఉన్నారు. ఇతడు జాతీయోద్యమంలో పాల్గొన్న అనుభవాలు ఇతని తొలి నవల "కాంతాపుర"లోను కథా సంకలనం "ది కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్"లోను ప్రతిఫలించాయి. ఫ్రాన్స్ నుండి తిరిగి వచ్చిన చాలా కాలం తర్వాత 1960లో ఇతడు "ద సర్పెంట్ అండ్ ద రోప్" రచించారు. దీనిలో భారతీయ పాశ్చాత్య సంస్కృతుల మధ్య సంబంధాలను నాటకీయ ఫక్కీలో వర్ణించబడింది. ఈ నవల పేరులోని సర్పం , భ్రాంతికి, త్రాడు, వాస్తవానికి ప్రతీకలు. కాంతాపుర (1938), ద సర్పెంట్ అండ్ ద రోప్ (1960), ద క్యాట్ అండ్ షేక్స్పియర్: ఎ టేల్ ఆఫ్ ఇండియా (1965), కామ్రేడ్ కిరిలోవ్ (1976), ద చెస్ మాస్టర్ అండ్ హిజ్ మూవ్స్ (1988), ఆన్ ది గంగా ఘాట్ (1989), ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్ (1947), ద పోలీస్మాన్ అండ్ ద రోజ్ (1978), ద ట్రూ స్టోరీ ఆఫ్ కనకపాల, ఇన్ ఖందేష్, కంపేనియన్స్, ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్అక్కయ్య, ద లిటిల్ గ్రామ్ షాప్, జవని, నిమ్మ, ఇండియా ఎ ఫేబుల్, ద పోలీస్మాన్ అండ్ ద రోజ్ ఛేంజింగ్ ఇండియా: ఏన్ ఆంథాలజీ (1939)బీ టుమారో (1943- 44) విదర్ ఇండియా (1948) ద మీనింగ్ ఆఫ్ ఇండియా వ్యాసాలు (1996) ద గ్రేట్ ఇండియన్ వే: ఎ లైఫ్ ఆఫ్ మహాత్మాగాంధీ, జీవిత చరిత్ర (1998), ద బెస్ట్ ఆఫ్ రాజారావ్ (1998), 5 ఇండియన్ మాస్టర్స్ (రాజారావు, రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రేమ్చంద్, డా. ముల్క్ రాజ్ ఆనంద్, కుష్వంత్ సింగ్) (2003) తదితర రచనలు చేశారు.రాజారావు భారతదేశపు అత్యున్నత గౌరవాలు పొందారు. 1964: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు 1969: పద్మభూషణ్ పురస్కారం 1988: న్యూస్టాడ్ట్ అంతర్జాతీయ సాహిత్య బహుమతి 2007 లో మరణానంతరం పద్మ విభూషణ్ పురస్కారం లభించాయి. ఇతడు 2006, జూలై 8వ తేదీన టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్ నగరంలోని తన గృహంలో 97వ యేట గుండెపోటుతో మరణించారు.

# కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు జ్యోతిబసు



భారత రాజకీయ రంగంలో అగ్రశేణి నాయకుల్లో ఒకరైన జ్యోతిబసు భారత స్వాతంత్ర్యో ద్యమంలో, ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తొలితరం నాయకులు, మొదటి పొలిట్ బ్యూరో సభ్యులు.23 సంవత్సరాలు వరసగా ఒకే రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ పాలనా అనుభవశాలి. ప్రధాని కావడానికి అవకాశం వచ్చినా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ ఆదేశానుసారం దూరంగా నిలిచి క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచిన నిబద్ధత కలిగిన ఆదర్శ నేత ఆయన.సీపీఎం కురువృద్ధుడు జ్యోతిబసు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 23 సంవత్సరాల పాటు విరామం లేకుండా ముఖ్యమంత్రిగా సేవలందించి చరిత్ర సృష్టించారు. పశ్చిమ బెంగాల్ లో రైతాంగ కార్మికులను సమీకరించి రైతాంగ ఉద్యమాల్లో, పీడిత ప్రజల ఉద్యమాల్లో జ్యోతి బసుది పాత్ర మరువ లేనిది. దేశంలో గ్రామ పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసి భూ సంస్కర ణలు అమలు చేసి కౌలుదారులకు, కార్మికులకు రక్షణ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంగా బెంగాల్ ను తీర్చిదిద్దిన పాలనా సంస్కరణ వాది జ్యోతిబసు. 1914 జూలై 8న కోల్కత్తాలో బెంగాలీ మధ్యతరగతి కుటుంబం లో జ్యోతి బసు... నిశికాంత్ బసు, హేమలతా బసు దంపతులకు జన్మించారు. స్థానికంగా కలకత్తా (నేటి కోల్కత) లోనే జ్యోతి విద్యా భ్యాసం చేశారు. ప్రెసిడెన్సీ కళాశాలలో బసు తన డిగ్రీ పూర్తి చేశారు. ఉన్నత చదువుల కోసం 1935 లో ఇంగ్లాండు వెళ్ళారు. ఇంగ్లాండులో న్యాయ శాస్త్రంలో విద్యనభ్యసించే సమయంలో గ్రేట్ బ్రిటన్ కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై, రాజకీయాలపై ఆసక్తి పెంచు కున్నారు. 1938లో జవహర్ లాల్ నెహ్రూ లండన్ పర్యటన సమయంలో సదస్సు నిర్వహణ బాధ్యతను జ్యోతి బసు తీసు కున్నారు సుభాష్ చంద్రబోస్ పర్యటన సమయంలో కూడా జ్యోతి బసు ఏర్పాట్లు చేసారు. 1940లో న్యాయశాస్త్ర విద్య పూర్తి చేసుకొని మిడిల్ టెంపుల్ వద్ద బారిస్టర్ గా అర్హత సాధించి, అదే సంవత్సరంలో భారత దేశానికి తిరిగి వచ్చారు. 1944లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాలలో పాలు పంచుకొని ఆ తరువాత యూనియన్ ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1946లో తొలిసారిగా బెంగాల్ శాసనసభకు ఎన్నికయ్యారు. బి.సి. రాయ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శాసన సభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 1967లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో అజయ్ ముఖోపాధ్యాయ నేతృత్వం లోని ప్రభుత్వంలో 1967 నుండి 1969 వరకు పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్య మంత్రిగా వ్యవహరించారు. 1972 లో రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయగా, జ్యోతి బసు కూడా తన శాసనసభ స్థానంలో ఓటమి పాలైనారు. తర్వాత 1977 జూన్ 1 నుండి 2000 నవంబరు 6 వరకు నిరాటంకంగా జ్యోతి బసు వరుసగా 5 సార్లు ముఖ్య మంత్రిగా పని చేశారు. తద్వారా దేశంలో ఒక రాష్ట్రానికి అత్యధిక కాలం పాటు ముఖ్య మంత్రిగా కొనసాగిన రికార్డును కూడా జ్యోతి బసు నెల కొల్పారు. 1996లో దేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశాన్ని వదులు కున్నారు. 2000లో ముఖ్య మంత్రి పదవి నుండి వైదొలిగిన జ్యోతి బసు జనవరి 17, 2010న 96 సంవత్సరాల వయస్సులో మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

## ప్రజలతో మమేకమై ప్రజా దర్బారు నిర్వహించిన మంత్రి కొల్లు
## రాష్ట్ర గనులు మైనింగ్ ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, జూలై 7, (ఆంధ్రపత్రిక) :** ప్రతి అర్జీదారుని సమస్య స్వయంగా తెలుసుకుని పరిష్కరిం చడానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భ జల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం స్థానిక జవ్వారు పేటలో నియోజక వర్గ కార్యాలయం వద్ద మంత్రి కొల్లు రవీంద్ర ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ప్రతి అర్జీదారుని సమస్య మంత్రి సావధానంగా ఆలకించి వారి సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజా సమస్యలు గాలికి వదిలేసారని, తమ ప్రభుత్వం వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి, ప్రతి శని ఆదివారాల్లో ఒకరోజు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతున్నదని, మొట్టమొదటగా గత శనివారం ప్రజా దర్బార్ ప్రారంభించామని అన్నారు. వచ్చిన అర్జీలలో వారి సమస్యలు ఎంతవరకు పరిష్కారం అయ్యాయి పర్యవేక్షించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. క్రిందటి వారంలో 300 పైగా వచ్చిన అర్జీలలో ఎక్కువగా గ్రామ సమస్యలు వ్యక్తిగత సమస్యలుకాగా, ముఖ్యంగా టిడ్ కో గృహాలకు సంబంధించిన సమస్యలు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆధునికమైన సొంత గృహం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉందని, దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.జూలై 1 ఎన్టీఆర్ భరోసా కింద రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించడం జరిగిందన్నారు.ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టిందన్నారు. వినియోగదారులే సీనరేజీ, లోడింగ్ చార్జీలు కట్టి తెచ్చుకోవచ్చని, రాష్ట్రంలో నిర్మాణ రంగ అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 43 లక్షల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, ఇది కాక నదుల్లో పూడికలు తీయడం ద్వారా కోటి లక్షల టన్నుల ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలని లక్ష్యం అన్నారు.తొలుత మంత్రి కార్యాలయం వద్ద వారి సిబ్బంది ప్రతీ అర్జీదారుని పేరు నమోదు చేసుకుని టోకెన్ జారీ చేశారు. టోకెన్ వరుస క్రమంలో మంత్రి అర్జీదారుల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున అర్జీదారులు తరలివచ్చి తమ అర్జీలను రవీంద్రకు అందించారు.



### ఇళ్ల స్థలాలు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న
## అక్రమార్కుల నుంచి కాపాడండి
రాష్ట్ర ప్రభుత్వానికి భవానిపురం
ఆర్టీసీ సుబ్బారావు కాలనీ వాసుల విన్నపం



**విజయవాడ పశ్చిమ, జూలై 7, (ఆంధ్రపత్రిక) :** సుమారు 20 సంవత్సరాలు క్రితం కొనుగోలు చేసిన తమ ఇళ్ల స్థలాలను కొంతమంది కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, వారి నుంచి తమను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్టీసీ సుబ్బారావు కాలనీవాసులు విన్నవించుకున్నారు. ఆదివారం భవానిపురంలోని కరెంట్ ఆఫీస్ రోడ్డు వద్ద ఉన్న ఫ్లాట్లు వద్ద కాలనీ వాసులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2001లో షేక్ మజీద్ అనే వ్యక్తి ఏకలవ్య నగర్ ఎదురుగా గల 8/4 సర్వే నెంబర్ లో గల 2 ఎకరాల 17 సెంట్ల భూమిని ఇళ్ల స్థలాలు ప్లాట్లుగా వేసి అమ్మకానికి పెడితే వారి దగ్గర 42 మందిమి కొనుగోలు చేసుకుని ఇల్లు కట్టుకున్నామని చెప్పారు. అయితే స్థలాలను కొనుగోలు చేసుకున్నప్పుడు, ఇల్లు కట్టుకునేటప్పుడు కనిపించని వారు నేడు లక్ష్మీరామ కో-ఆపరేటివ్ సొసైటీ పేరుతో కొత్తగా పుట్టుకొని వచ్చి అక్రమాలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి జోగి రమేష్ ,మహదేవ్ హరి, మహదేవ్ అప్పాజీల పేర్లు చెబుతూ వారు తమను భయాందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వారితో ల్యాండ్ ఓనర్స్ సొసైటీ వారు కుమ్మక్కై తమను వీధిన పడేయాలని చూస్తున్నారని, అదే జరిగితే తమ 42 ఫ్లాట్ల కుటుంబాలు వారు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని తీవ్రంగా ఆందోళన చెందారు . 2001లో తాము ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకున్నప్పుడు ఎటువంటి అభ్యంతరాలు లేవని చెప్పారు. ఈ నేపథ్యంలో తమ కాలనీవాసులకు ఇటీవల కొత్తగా నోటీసులు రావడంతో దిగ్భ్రాంతికి గురై నలుగురు గుండెపోటుతో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు కొత్తగా పుట్టుకొచ్చిన అక్రమార్కుల నుంచి తమకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో ఆర్టీసీ సుబ్బారావు కాలనీ నివాసితులు తంగా రవికుమార్, జెవి రాజు, వెంకటరమణయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు నాటడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చు
హెచ్ బీ కాలనీలో చెట్లు నాటిన
పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ, జులై 7, (ఆంధ్రపత్రిక) :** పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని బాధ్యతగా అందరూ అలవర్చుకోవాలని విజయ వాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 42వ డివిజన్ హెచ్ బి కాలనీలో వాటర్ ట్యాంక్ వద్ద అమ్మ కోసం ఒక చెట్టు కార్యక్రమంలో సుజనా చౌదరి పాల్గొనడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ చెట్లు నాటే కార్యక్రమాన్ని విధిగా చేపట్టాలనీ పిలుపునివ్వడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇదే సందర్భంలో ఇక్కడ ఉన్న స్థానికులు ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ నెలకొని ఉందని తెలియజేశారు. వాన పడితే చాలు తమ ఇళ్లల్లోకి డ్రైనేజీ లోంచి నీరు పొంగి పొర్లుతోందని స్థానిక మహిళలు తమ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేకి విన్నవించారు. కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగ అధికారులతో మాట్లాడి డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తానని సుజనా చౌదరి హామీ ఇచ్చారు. చెట్లు నాటే కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, ఆ పార్టీ నేతలు భోగవల్లి శ్రీధర్ , బబ్బురి శ్రీరామ్, పైలా సోమి నాయుడు, పొట్టి శ్రీహరి , తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, జనసేన నాయకులు తిరుపతి అనూష సురేష్ ఎన్డీఏ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన యూపీఎస్సీ ఈపీఎఫ్‌వో, ఈఎస్ఐసీ పరీక్షలు
### - అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ డా. జి.సృజన అభినందనలు



**విజయవాడ, జూలై 7, (ఆంధ్రపత్రిక) :** ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడలో ఆదివారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించిన ఈపీఎఫ్‌వో పర్సనల్ అసిస్టెంట్, ఈఎస్ఐసీ నర్సింగ్ ఆఫీసర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. ఈపీఎఫ్‌వో పరీక్షకు సంబంధించి 2,401 మందికి, ఈఎస్ఐసీ పరీక్షకు 5,433 మంది అభ్యర్థులకు విజయవాడలో 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా కలెక్టర్ సృజన పీబీ సిద్ధార్థ కళాశాలలోని కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్షలను ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశనం చేశారు. ఉదయం 9.30 గం. నుంచి 11.30 గం. వరకు ఈపీఎఫ్‌వో-పర్సనల్ అసిస్టెంట్ పరీక్ష, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఈఎస్ఐసీ నర్సింగ్ ఆఫీసర్ పరీక్ష జరగ్గా... ఈపీఎఫ్‌వో పరీక్షకు 526 మంది ( 21.91 శాతం), ఈఎస్ఐసీ పరీక్షకు 4,075 మంది (75 శాతం) హాజరైనట్లు తెలిపారు. పరీక్షలను సజావుగా నిర్వహించడంలో భాగస్వాములైన సూపర్‌వైజర్లు, సహాయ సూపర్వైజర్లు, రూట్ కమ్ లైజనింగ్ అధికారులు తదితరులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

అదే విధంగా పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఆర్‌టీసీ తదితర విభాగాల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ సృజన పేర్కొన్నారు.

### మెజారిటీ ఉద్యోగులు కోరుకున్న ప్రభుత్వమే
## రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణముపై ప్రభుత్వం తీసుకున్న
నిర్ణయంతో ఆర్టీసి లాభపడుతుంది
గత ప్రభుత్వం హయాంలో బస్సులు కొనుగోలు చేయని కారణంగా
కుదించిన బస్సురూట్లు పెంచి ప్రజారవాణా
వ్యవస్థను బలోపేతం చేయాలి
రాష్ట్రాభివృద్ధికి, కూటమి ప్రభుత్వానికి
ఆర్టీసి ఇ.యు అండ్ ఏపిజేఏసి అమరావతి సహకరిస్తుంది
బొప్పరాజు అండ్ పలిశెట్టి దామోదరరావు అండ్ జి.వి.నరసయ్య

**విజయవాడ, జూలై 7 (ఆంధ్రపత్రిక) ;** రాష్ట్రంలో మెజారిటీ ఉద్యోగులు కోరుకున్న ప్రభుత్వమే నేడు అధి కారంలోకి రావడంతో ఈ కూటమి ప్రభుత్వం పై ఉద్యోగులు పెట్టుకున్న ఆశలు నెరవేరతాయన్న నమ్మ కం ఉద్యోగులందరికీ ఉందని ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపిపిటిడి (ఆర్టీ సి) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మరి యు ఏపిజేఏసి అమరావతి స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు,ఆర్టీసి ఇ.యు రాష్ట్రప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య తెలిపారు.ఆదివారం విజయ వాడలో ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రకార్యా లయంలో రాష్ట్రకార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల గౌ౹౹ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌ని ఏపి జేఏసి అమరావతి ఆధ్య ర్యంలో మర్యాదపూర్వకంగా కలిసినప్పుడు, గత ప్రభు త్వం హయాంలో ఉద్యోగులకు చెల్లించాల్సిన 11 వ పిఆర్సీ బకాయిలు 2018 నుండి పెండింగు ఉన్న డిఏ అరియర్సులతో పాటు చనిపోయిన, రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లంచాలని, హెల్త్ కార్డులు వినియోగం, ఔట్ సోర్సింగ్ ఉద్యోగు లకు ప్రభుత్వ స్కీములు వర్తింప జేయడం, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరణ తధితర సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ లేఖ ఇచ్చామని, అలాగే త్వరలో ముఖ్యమంత్రి న్రారా చంద్రబాబు నాయుడు గారిని కలిసినప్పుడు కూడా రాష్ట్రంలో ఉన్న 16 లక్షలు మంది ఉద్యోగుల ఆవేధనను వివరిస్తామని బొప్పరాజు తెలిపారు.అలాగే ఈ సమావేశంలో పాల్గొన్న మరో ముఖ్య అతిధి పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగు లుకు విలీనం పేరుతో రిఫరల్ ఆసుపత్రుల వైద్యసౌకర్యాలను తొలగించి వైద్యసౌకర్యాలకు దూరం చేసారు. ప్రస్తుతం ప్రతి ఉద్యోగి నుండి రూ॥ 225 నుండీ రూ॥ 300 లు వరకు జీతాల నుండి రికవరీ చేస్తూ ఇ హెచ్ యస్ (హెల్తుస్కీమ్) ను ప్రవేశపెట్టినా సరే ఏ ఒక్క ఉద్యోగికి కూడా సరైన వైద్యసౌకర్యాలు అందక ప్రస్తు తం చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అంతేకాకుండా ఈ ఐదేళ్ల కాలంలో ఆర్టీసిలో కారుణ్య నియామకాలు తప్ప అసలు నియామకాలే జరగలేదు దీంతో కండక్టర్లు,డ్రైవర్లు,మెంటినెన్సు సిబ్బంది పోస్టు లకు వేలసంఖ్యలో ఉన్న ఖాళీలను బర్తీచేసి ఆర్టీసిని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం అనుమ తులు ఇచ్చి ఆర్టీసిని ఆదుకోవాలని దామోదారరావు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో పాల్గొన్న మరోక ముఖ్య అతిధి ఏఐటియుసి రాష్ట్రప్రధానకార్యదర్శి జి.ఓబులేషు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఆర్టీసీ బస్సు లలోమహిళలకు ఉచితప్రయాణం కల్పిస్తామని ఇచ్చిన హామీ వలన ఆర్టీసి లాబపడుతుందని అయితే ఇప్పుడు ఉన్న బస్సుల సంఖ్యను పెంచి రాష్ట్ర ప్రజలకు మెరుగైన ప్రజారవాణా సౌకర్యాన్ని అందించాలని విజ్ఞప్తి చేసారు. ఈసమావేశంలో పాల్గోన్న రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి. వి.నరసయ్య మాట్లాడుతూ యం.డి ద్వారకా తిరుమల రావుని ఎప్పటికప్పుడు ఇ.యు రాష్ట్రకమిటి కలుస్తూ ఉద్యోగులకు రావలసిన 2017 పి.ఆర్.సి అరియర్స్ 2031 సంవత్సరంవరకు రిటైర్ అవుతున్నవారికి, కాం ట్రాక్టు ఉద్యోగులకు కూడా చెల్లించేందుకు కృషిచేసా మని, ప్రస్తుతం ఆర్టీసిలో రిటైర్ అయిన ఉద్యోగులకు ఉన్న రిటైర్డ్ ఎంప్లాయీస్ మెడికల్ స్కీమ్ ను ఇప్పుడు రిటైర్డ్ అవుతున్నవారికి కూడా ఈ ఆర్.ఇ.యం.యస్ ను వర్తింప జేయాలని, విలీనం కు ముందున్న విధ్యా ర్హతలు,రూల్సు ప్రకారం అర్హులైన 1940 మందికి పెం డింగ్‌లో ఉంచిన పదోన్నతలు ఇవ్వాలని, క్యాడర్ స్ట్రెం గ్త్ సమస్యలు పరిష్కారం చేయాలని,పెండింగు ఉన్న 46 రోజుల ఓటి కోసం,నైట్ హాల్టు అలవెన్సులు ఇప్పి ంచడం కోసం నిరంతరం ఆర్టీసి హౌస్ లో ఇ.యు రాష్ట్రనాయకత్వం అందుబాటులో ఉండి కృషి చేస్తున్నా మని తెలిపారు. ఈ సమావేశంలో ఇ.యు వర్కింగు ప్రెసిడెంటు పి.సుబ్రమణ్యంరాజు,రాష్ట్రఉప ప్రధాన కార్యదర్శులు జి.నారాయణరావు,యం.డి.ప్రసాధ్, పి.భూనుమూర్తి, స్టేట్ చీఫ్ వైస్ ప్రెసిడెంటు కె.నాగేశ్వ రరావు,రాష్ట్రకోశాధికారి యం.డిఏ.సిద్ధీక్ తో పాటు 26 జిల్లాలకు చెందిన రాష్ట్రకమిటి బాద్యులు, నాయు గు జోన్ల అధ్యక్ష,కార్యదర్శులు మరియు 26 జిల్లాలు జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు, జోనల్ కోశాధికార్లు హాజరయ్యారు.

### విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై
## శిక్షణా కార్యక్రమం



**ఆగిరిపల్లి, జులై 7 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో హిల్ పేరడైజ్ ఆవరణలో హై స్కూల్ మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు వ్యక్తిత్వ, వికాస శిక్షణ అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సైకియాట్రిస్ట్ మరియు మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ విద్యాసము పార్జనకు సోపానం వ్యక్తిత్వ వికాసం ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని అందుకు అనుగుణంగా ఆలోచన విధానాన్ని మార్చుకొని మంచి నడవడిక క్రమశిక్షణ, ఇష్టపడి చదవడం ,మంచి అలవాట్లు నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకొని ఉన్నత విలువలు కలిగిన పౌరుడిగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎన్నో అవకాశాలు కల్పిస్తున్న హిల్ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని తద్వారా జీవితం లో స్థిరపడేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాతినేని లక్ష్మి, ప్రిన్సిపాల్ సాయిబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### అశేష సంఖ్యలో కొండలమ్మ అమ్మ వారిని
## దర్శించుకున్న భక్తులు





**వేమవరం (గుడ్లవల్లేరు మండలం) జులై 7 (ఆంధ్రపత్రిక) :** ఆదివారం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో 25 వేలకు మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని పాల పొంగళ్ళు, నైవేద్యాలు, సమర్పించారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. కొండలమ్మ అమ్మవారి దేవస్థాన ఈవో కానూరి సురేష్ బాబు భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ప్రసాద పంపిణీ నిర్వహించారు.

## బంటుమిల్లిలో సిఐటియు మండల కమిటీ సమావేశం



**బంటుమిల్లి 07 జూలై (ఆంధ్రపత్రిక) :** బంటుమిల్లి సిఐటియు మండల కమిటీ సమావేశం కామ్రేడ్ గుండా బత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో కామ్రేడ్ ఆకునూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది..ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ధనశ్రీ పాల్గొని మాట్లాడారు ఈనెల 10వ తారీకు భారత దేశ వ్యాప్తంగా సిఐటియు ఇతర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు కార్మికుల డిమాండ్స్ డే నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పరుచూరి ధనశ్రీ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడు లు గా తీసుకొచ్చారు దానివల్ల కార్మికులకు ఉద్యోగులకు పోరాడే శక్తి పోయే పరిస్థితి వచ్చిందని సమ్మె చేసే హక్కులు కాల్ రాసే విధంగా ఈ విధానాలు ఉన్నాయని కొత్తగా అమలైన కార్మిక చట్టాలను రద్దుచేసి పాత కార్మిక చట్టాలను తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మండల కమిటీ సభ్యులు కొమ్మలపాటి రవి నానాజీ కాగిత శ్రీనివాసరావు రామకృష్ణ గుత్తికొండ శ్రీనివాసరావు వాసంశెట్టి గణేష్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రజకుల కమిటీ హాలు విస్తరణకు శంకుస్థాపన



**ఆగిరిపల్లి, జూలై 7 (ఆంధ్రపత్రిక) :** మంత్రి పార్థసారథి గత అసెంబ్లీ ఎన్నికలలో నూజివీడు అ సెంబ్లీ నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా పోటీ చేసి నప్పుడు ప్రచారంలో భాగంగా ఆగిరిపల్లి గ్రామంలోని రజకులకు క మ్యూనిటీ హాలు విస్తరిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీలో భాగంగా ఈరోజు ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెరసు సతీష్ రజక కమిటీ హాలు విస్తరణకు శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందని ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పామర్తి నరసింహారావు, శ్రావణ్ కుమార్, ముక్కు మహేష్,ఖాజా కిషోర్, ఖాదర్ భాషా, సగ్గుర్తి రమేష్, రజక కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు

# చర్యలు

- బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం
- ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశాలిచ్చాం
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన





**జగ్గయ్యపేట, జూలై 7, (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట మండలం, బూదవాడలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో గా యపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకో వడం జరిగిందని.. ప్రత్యేక వైద్య బృందాలు ఇందుకోసం కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్.సృజన తెలిపారు. తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రి, గొల్లపూడి ఆంధ్రా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలెక్టర్ సృజన పరామర్శించారు. ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆంధ్రా హాస్పిటల్‌లో 8 మంది, మణిపాల్ ఆసుపత్రిలో 8 మంది చికిత్స పొందుతున్నారని.. 16 మందిలో అయిదుగురి



పరిస్థితి ఆందోళనకరం గా ఉందన్నారు. ప్రత్యేక వైద్య బృందాలతో మెరుగైన వైద్యం అందించేం దుకు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారి బంధువులతోనూ మాట్లాడారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవడం జరుగుతుందని భరోసా కల్పించారు. ఘటనపై పూర్తి విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. నివేదికలను అనుసరించి బాధ్యులపై చట్టపర చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిలో 8 మంది ఎన్‌టీఆర్ జిల్లాకు చెందిన వారుకాగా.. పల్నాడు జిల్లాకు చెందిన వారు ఒకరు ఉన్నారన్నారు. అయిదు మంది ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వారు కాగా, ఒకరు జారండ్, మరొకరు బీహార్ చెందిన వారు ఉన్నట్లు వివరించారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరులు ఉన్నారు.

## దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి కార్యక్రమానికి ఏర్పాట్లు

**విజయవాడ జూలై 7 (ఆంధ్రపత్రిక) :** ఏఐసీసీ సభ్యులు కొలనుకొండ శివాజీ, మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ మహానాయకుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు, వైఎస్సార్ కుమార్తె వైఎస్ షర్మిలగారి నేతృత్వంలో సోమవారం మధ్యాహ్నం 3గంటలకు విజయవాడ -మంగళగిరి హైవేపై డీజీపీ ఆఫీసు సమీపంలో గల సీకే కల్యాణ మండపంలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, ఇండియా కూటమి నాయకులు, కాంగ్రెస్ జాతీయ నాయకులు హాజరవుతున్నారు. కావున కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని మనవి. 2009లో వైఎస్సార్ హెలికాప్టర్ ప్రమాదలో మరణించకపోయి ఉంటే... ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశ రాజకీయాలే వేరుగా ఉండేవి. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలే ఉండేవి కాదు. తెలుగు రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోయి ఉండేది. అయితే వైఎస్సార్ వారసులమని చెప్పుకుంటూ... వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకువెళతామని చెబుతూ... 2019 ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.... ఐదేళ్ల పాటు మహానేత వైఎస్సార్ ప్రతిష్ఠను మంటగలిపేలా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ప్రత్యక్షంగా పరోక్షంగా ఇబ్బందులకు గురిచేస్తూ... నియంత పాలన సాగించిన విషయాన్ని జనం మర్చిపోలేదు. అందుకే ఎన్నికల్లో ఘోరంగా ఓడిరచారు. దీంతో ఆ పార్టీ నాయకులకు మళ్లీ ఇప్పుడు ఆ మహానేత గుర్తుకొచ్చారా? అని వైఎస్సార్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వైసీపీలోని వైఎస్సార్ అభిమాన నాయకులు, కార్యకర్తలు తిరిగి కాంగ్రెస్‌లోకి రావాలి. వైఎస్సార్ అసల్కెన వారసురాలు వైఎస్ షర్మిల గారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పునర్వైభవానికి, రాహుల్ గాంధీని దేశానికి ప్రధానమంత్రిని చేయాలన్న ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి.

## హైదరాబాద్ తరహాలో విజయవాడను అభివృద్ధి చేస్తాం

### 3వ డివిజన్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ జూలై 7 (ఆంధ్రపత్రిక) :** విజయవాడ నగరాన్ని హైదరాబాద్ తరహాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేస్తారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.ఆదివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ కరెన్సీ నగర్ స్థల యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయంలో లక్ష్మీ ఫౌండేషన్ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శిబిరాన్ని ప్రారంభించి పరిశీలించారు. అక్కడి స్థల యజమానులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని నిజం నవాబులు నిర్మాణం చేస్తే సైబరాబాద్ అనే ప్రాంతాన్ని నారా చంద్రబాబునాయుడు నిర్మాణం చేశారని చెప్పారు. ఇప్పుడు అదే మాదిరిగా అమరావతి రాజధానిని కూడా ప్రపంచ స్థాయిలో చెప్పుకునే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్మాణం చేస్తారని అన్నారు. ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్రమోడితో జరిగిన కలయికలో అనేక ప్రాజెక్టులు ఆమోదం పొందాయని చెప్పారు. విజయవాడలో ఇప్పుడున్న ఫ్లైవోవర్ దగ్గర నుంచి నిడమానూరు వరకు ఫ్లైవోవర్ నిర్మాణం అయితే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయన్నారు. ప్రస్తుతం ఉన్న ఫ్లైవోవర్ పక్కనే ఉన్న సర్వీస్ రోడ్డు కూడా అభివృద్ధి చేస్తామన్నారు. విజయవాడ కార్పోరేషన్పై ఆర్థిక భారం పడకూడదనే ఉద్దేశ్యంతో కార్పోరేషన్ జీతాలను 010 ద్వారా ప్రభుత్వమే చెల్లిస్తోందన్నారు. దీని ద్వారా సుమారు నెలకు రూ.18 కోట్ల భారం కార్పోరేషన్కు తగ్గిందన్నారు. చంద్రబాబునాయుడు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రత్యేకంగా నిధులు తెచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశానన్నారు. చంద్రబాబు నాయుడి మార్కు ఉండాలనే ఉద్దేశ్యంలో టవర్ లైన్ రోడ్డు నిర్మాణం చేశామన్నారు.

### ఆదివారం గోరంట్ల మాధవరాయ గుడిని సందర్శించిన

## ప్రముఖులు



**సత్యసాయి జిల్లా, జూలై 7 (ఆంధ్రపత్రిక) :** ఆదివారం గోరంట్ల మాధవరాయ గుడిని సందర్శించిన రిథమ్ భాగ్య ఎలక్షన్ అబ్జర్వర్ సత్యసాయి జిల్లా, నాగార్జున రెడ్డి డిప్యూటీ తాసిల్దార్, లైసెన్ ఆఫీసర్ గోరంట్ల ఎమ్మార్వో, డిప్యూటీ తాసిల్దార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ గ్రామాభ్యుదయ మహిళా మండలి ఛైర్పర్సన్ లాయర్ రమా పావని రాయల్ మరియు హెచ్ మండల కన్వీనర్ సుబ్రమణ్యం తారనాథ స్వామి చిన్న బాబు మాధవ రాయన గుడి సూరి పూలేరు పొగాకుల హరి నాథ్ జనసేన నాయకులు అనీల్ దుశ్శలవా భగవత్ గీత పుస్తకం పూలమాలతో సత్కరించారు. రిథమ్ బాగ్య ఎలక్షన్ అబ్జర్వర్ మాట్లాడుతూ ప్రాచీన గుడి ప్రాచర్యతను ఈ గోరంట్లలో సందర్శించడంచాలా సంతోషంగా ఉన్నది గుడిలో పూజలు జరగడానికి ప్రభుత్వానికి తనవంతు తానుగా రెప్రజెంటేషన్ ఇస్తానని తెలియజేయడం జరిగినది అనంతరం బిజెపి, లాయర్ రమ పావని రాయల్ మాట్లాడుతూ ఇంత ప్రాచీనమైన ప్రాచుర్యమైన గుడి మా గోరంట్లలో ఉండడం మా అదృష్టం అయినప్పటికీ ఎండోమెంట్ వారి అధీనంలో ఉండటం వలన గుడిలో దేవుడికి పూజలు జరగకపోవడం బాధాకరం మీ వంతుగా మీ ప్రయత్నం మీరు చేసి లేపాక్షి లో ఏ విధంగా పూజలు జరుగుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచుచున్నదో అదేవిధంగా ఇక్కడ కూడా పూజలు చేసే విధంగా మన వంతు ప్రజలందరూ కలిసి ముందుకు రావాలని గత కొన్ని సంవత్సరాలుగా వారు చేస్తు ఎప్పుడు పిలిచినా ముందుకు వస్తున్నటువంటి తార నాథ్ స్వామి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ హిందూ బాంధవ్యులందరికీ పిలుపునిచ్చారు

### సమతా సైనిక్ దళ్

## రాష్ట్ర కార్యవర్గ సమావేశం



**విజయవాడ, జూలై 7 (ఆంధ్రపత్రిక) ;** సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది పాలేటి మహేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అన్ని జిల్లాల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గాలు హాజరై , ప్రజా ప్రయోజన ఉద్యమ కార్యచరణలు, అనేక విషయాలపై చర్చించి కార్యచరణకై నిర్ణయాలు చేశారు, అందులో భాగంగా మొదటగా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో ఎన్నికైన నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది మరియు రాష్ట్ర సమావేశంలో చర్చించిన ముఖ్యాంశాలు. జగన్ దళిత, బడుగు, బలహీన వర్గాల పట్ల చూపించిన నిరంకుశ వైఖరి వల్లే అతని ప్రభుత్వాన్ని ఎస్.సి, ఎస్.టి, బి.సిలు అధ: పాతాళానికి నెట్టేశారని ఇప్పటికైనా జగన్ తన అహంకార పూరిత వైఖరి విడనాడాలని కోరడం జరిగినది. జగన్ మంత్రి వర్గంలోని కొందరు మంత్రులు, ఎమ్.ఎల్.ఎలు ఇప్పటికీ అహంకార పూరిత మాటలు, విద్వేష పూరిత రెచ్చగొట్టే ప్రసంగాలు చేసి, రాష్ట్రంలో దాడులకు కుట్ర పన్నుతున్నారని ప్రజలు వీటిని గ్రహించి, వాటికి దూరంగా ఉండాలని, విజ్ఞప్తి చేస్తున్నాం. అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని, జగనన్న విదేశీ విద్యా పథకంగా పేరు మార్చిన జగన్కు బుద్ధి వచ్చేలా ప్రజలు గుణపాఠం చెప్పారని మరల ఆ పథకం పేరు అంబేద్కర్ విదేశీ విద్యా పథకంగా పేరు మార్చిన చంద్రబాబు గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాం. బడుగు, బలహీన వర్గాల వారికి మహిళలకు, వికలాంగులకు పెన్షన్ పెంచినందుకు చంద్రబాబు గారి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం. 5.ఎస్.సి., ఎస్.టిలకు జగన్ ప్రభుత్వం నిరంకుశంగా రద్దు చేసిన 27 పథకాలను తిరిగి వెంటనే పునరుద్ధరించవలసినదిగా కోరుతున్నాం. జగన్ ప్రభుత్వ హయాంలో ఎమ్.ఎల్.సి అనంతబాబు చేతిలో హత్యకు గురైన దళిత యువకుడు సుబ్రహ్మణ్యం కేసును సి.బి.ఐ విచారణకు ఇవ్వాలి.డా..సుధాకర్ చావుకి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో లాక్కొన్న ఎస్.సి., ఎస్.టి లకు సంబంధించిన భూములు, దాడులపై శ్వేతపత్రం విడుదల చేసి, వాటిపై విచారణకు SITను నియమించాలి.. జగన్ ప్రభుత్వ హయాంలో దుర్వినియోగం చేసిన ఎస్.సి., ఎస్.టి సబ్లోన్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ మైనింగ్, వేలకోట్ల సహజవనరుల దోపిడీపై మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి విచారణ చేయాలి.అలాగే తమిళనాడు బియస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్ స్ట్రాంగ్ దారుణ హత్య ను నిరసిస్తూ ఆయన ఆత్మ శాంతి చేకూరాలని ఆయనకు నివాళులు అర్పించడం జరిగినది. సమావేశం అనంతరం అనేక కార్యక్రమాలకు రాష్ట్ర సమత సైనిక్ దళ్ కార్యచరణ రూపకల్పన చేశామని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.కార్యక్రమంలో పాలేటి మహేశ్వరరావు రాష్ట్ర అధ్యక్షులు,పిల్లి సురేంద్రబాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గొల్ల వరప్రసాద్ క్రమశిక్షణా సంఘ అధ్యక్షులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబునాయుడు ద్వారానే సాధ్యం

### జీఈవీ రాధా మాధవ్ అపార్ట్మెంట్ వాసుల సత్కారం కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ, జూలై 7 (ఆంధ్రపత్రిక) ;** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకున్న పాలనానుభవం, సమర్ధతతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఆదివారం ఉదయం 8వ డివిజన్ పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని జీఈవీ రాధామాధవ్ అపార్ట్మెంట్ ఆవరణలో ఎమ్మెల్యే గద్దె రామ మోహనక్కు ఆత్మీయ సత్కారం జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా మంచి మెజార్టీతో ఘన విజయాన్ని సాధించడానికి సహాకారం అందించినందుకు అపార్ట్మెంట్ వాసులకు గద్దె రామమోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ రాధామాధవ్ అపార్ట్మెంట్ వాసులు తనకు ఎన్నికల్లో అండగా ఉన్నారని చెప్పారు. సమాజంలో ఎంతో మంచి పేరున్న ప్రముఖులు ఈ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారని, అలాంటి అపార్ట్మెంట్ వాసులు తనకు అండగా ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్క యువకుడికి ఉద్యోగం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలో ఉన్నారన్నారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం అవసరాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేశారన్నారు. గత 30 సంవత్సరాల రాజ



కీయ అనుభవంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు నుంచి పది వేల ఓట్ల మెజార్టీ రావడం కష్టంగా ఉండేదని కాని ఈ ఎన్నికల్లో తనకు యాభై వేల వరకు మెజార్టీ వచ్చిందన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులందరికి మంచి మెజార్టీ అందించారంటేనే టీడీపీపై ప్రజలు ఎంత నమ్మకంతో ఉన్నారో తెలుస్తుందన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని చెప్పారు. ఈ సారి జరిగిన ఎన్నికల్లో మహిళలు టీడీపీకి అండగా ఉండి బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించారని చెప్పారు. జడ్పీ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్ర, నారా చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేసినప్పుడు నిర్వహించిన కార్యక్రమాల్లో ఈ అపార్ట్మెంట్ నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల వ్యవధిలోనే కూటమి ఎమ్మెల్యేలు చాలా చక్కగా ప్రజల సమస్యలను తెల్సుకుని పరిష్కరిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హాయంలో మురికి కాలువలో పూడిక కూడా తీసేవారు లేరన్నారు. పోలవరం ప్రాజెక్టును అభివృద్ధి చేయడానికి అంతర్జాతీయ స్థాయి నిపుణులను తీసుకువచ్చి పూర్తి చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష హెరీదాకూడా రాని వైఎస్సార్సీపీ విషభీజాలను నాటాలని చూస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకటో తేదినే ఇంటి దగ్గరకు ఫించన్లు అందచేశామన్నారు. ప్రభుత్వంపై చేస్తున్న అవాస్తవాలను టీడీపీ కార్యకర్తలు, నాయకులు ధైర్యంగా తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ డా..చంద్రశేఖర్, కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, అనూప్, సీతారామ రాజు, శిరీష్, ఎ.వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## ఘనంగా చనమోలు 16వ వర్ధంతి

**మైలవరం, జూలై 7: (ఆంధ్రపత్రిక):** ఇబ్రహీంపట్నం పెర్రీ రోడ్డు లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ మంత్రి స్వర్గీయ చనమోలు వెంకట్రావు16 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. మైలవరం నియోజకవర్గంతో పాటు రాష్ట్రాభివృద్ధిలో మాజీ మంత్రి చనమోలు వెంకట్రావు తనదైన ముద్ర వేశారని పలువురు వక్తలు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా చనమోలు అభిమానులు పాల్గొని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైలవరం నుండి 5 సార్లు శాసనసభ్యునిగా, పలు మార్లు మంత్రిగా ప్రాతినిధ్యం వహించి ఈ ప్రాంతానికి, మన జిల్లా మరియు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లటంలో చనమోలు పాత్ర మరువలేనిదన్నారు. మైలవరం నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు రహదారులను అనుసంధానం చేయటంలో, వ్యవసాయ రంగానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో కానీ, పారిశ్రామికంగా అభివృద్ధి పరచటంలో ఇప్పటికి ఈ ప్రాంత ప్రజల హృదయాల్లో చనమోలు చిరస్మరణీయుడన్నారు. ఆయన హయంలోనే రైల్వే వ్యాగన్ వర్క్ షాప్, థర్మల్ పవర్ స్టేషన్, ఏ.పి.హెచ్.ఎం.ఈ.ఎల్,



కొండపల్లి ఇండ్రస్ట్రియల్ ఏరియా ఇలా ఎన్నో పరిశ్రమల స్థాపన చేసిన ఘనత చనమోలుదేనని అన్నారు. మైలవరం నియోజక వర్గంలో విలువైన సేవలు అందించిన చనుమోలు నియోజకవర్గ ప్రజల మనసుల్లో నిలిచి ఉన్నారని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వా వాసు, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కల ప్రసాద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి దార్ల నరసింహారావు, జిల్లా ఎస్టి సెల్ నాయకులు రాగాల రాము, మునిసిపాలిటీ పార్టీ ఉప అధ్యక్షుడు చెరుకు ఆనందరావు, గోరె సాహెబ్, ఉప్పుతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పక్షపాతి

## ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

### మైనింగ్,ఎక్సైజ్ శాఖామంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం జూలై 7 (ఆంధ్రపత్రిక):** తమ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పక్షపాతి అని, అందరి సంక్షేమంతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని రాష్ట్ర గనులు, మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.ఆదివారం స్థానిక జార్జి కారనేషన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బందరు నియోజకవర్గ ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పిల్లలకు సరైన దశ, దిశ చూపే దిక్సూచి ఉపాధ్యాయులేనని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు పనులకు వెళ్లడం వల్ల, పిల్లల యొక్క ఆలనా, పాలన పట్టించుకోవడం వారికి సాధ్యం కావడం లేదని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సన్మార్గంలో నడిచేలాగా విద్యాబుద్ధులు అందించేది ఒక్క ఉపాధ్యాయులేనని, అన్నారు. ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని కొనియాడారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ విజన్ ఉన్న నాయకుడని అలాంటి నాయకుడు విద్యా శాఖలో అనూహ్యమైన మార్పులు తీసుకువచ్చి ఉపాధ్యాయుల ప్రగతి కి, సంక్షేమానికి, భద్రతకు, పాటు పడతారని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయి కి అలవాటు పడకుండా ఉపాధ్యాయులు దిశా నిర్దేశం చేయాలని తెలిపారు. యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ అమలులోకి తెస్తామన్నారు. ఉపాధ్యాయులకు యాప్స్ బెడద తగ్గిస్తామన్నారు. బీపీసీఎల్ సంస్థ ఆంధ్ర రాష్ట్రంలో మచిలీపట్నంలో ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు పరిపాలన గాడిలో పెట్టే సమర్ధులైన నాయకులని మంత్రి రవీంద్ర అన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు, మంచి పిఆర్సి ఇచ్చేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులమయమైందని, గత పాలకుల తప్పిదాల వల్ల పాలన గాడిలో పెట్టడానికి కొంత సమయం పడుతుందని, తెలిపారు.

ఈ రాబోయే ఐదేళ్లు ఉద్యోగ ఉపాధ్యాయులు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఉపాధ్యాయులకు ఏ విధమైన కష్టం కలగకుండా తమ ప్రభుత్వం చూస్తుందని హామీ ఇచ్చారు. మంచి సమాజ నిర్మాణానికి విద్య, వైద్యం మూల స్తంభాలని అలాంటి విద్య, వైద్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని రవీంద్ర తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు దేశ, విదేశాల్లో శాసించే స్థాయికి వెళ్లారంటే ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. చంద్రబాబు లాంటి మహా నాయకుడు దొరకడం ఆంధ్ర రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. చంద్రబాబు లాగానే తాను కూడా 54 రోజులు జైలులో ఉన్నా న న్నారు. దుర్మార్గ పాలన నుండి విముక్తులమయ్యామని దేవుడి స్క్రిప్ట్ అద్భుతంగా ఉందని, ఎవరిని ఎక్కడ కూర్చోబెట్టాలో అక్కడే భగవంతుడు కూర్చోబెడతాడని రవీంద్ర అన్నారు.గురువుకి ఈ సమాజంలో గొప్ప స్థానం ఉందని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందిస్తున్న గురువులు అభినందనీ యులని రవీంద్ర అన్నారు. నాడు- నేడు పాఠశాలల్లో వేసవి సెలవుల్లో పనిచేసిన ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

జార్జి కారనేషన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమల మాట్లాడుతూ తాను మంత్రి రవీంద్ర చిన్ననాటి నుండి బాల్య స్నేహితులు మని, కల్మషం లేని రవీంద్ర కు మంత్రి పదవి లభించడం అభినందనీయమని అన్నారు. తొలుత మంత్రి రవీంద్ర పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బందరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రామకృష్ణ, డీఈవో తాహెరా సుల్తానా, డిప్యూటీ డిఇఓ సింగ్, ఎంఈఓ ఎం. దుర్గాప్రసాద్, జార్జ్ కారనేషన్ ఉన్నత పాఠశాల అధ్యక్షురాలు చిత్రపు సీతాదేవి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ, తదితరులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం మంత్రి రవీంద్ర ను, డీఈవో తాహెరా సుల్తానాను, జనసేన పార్టీ బందరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రామకృష్ణను సముచిత రీతిలో సత్కరించారు. నియోజకవర్గంలో ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డాక్టర్ లూర్దురాజు సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం







**పెదకూరపాడు, జూలై 7 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు పరిసర గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ జవహర్ అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో యూనియన్ బ్యాంక్ విశ్రాంత జనరల్ మేనేజర్ డాక్టర్ కార్యంశెట్టి లూర్దురాజు వారి తల్లిదండ్రులు విశ్రాంత ఉపాధ్యాయురాలు స్వర్గీయ కొమరాబత్తిన రోజమ్మ, కార్యంశెట్టి జయరావుల జ్ఞాపకార్థం ఉచిత నేత్ర,దంత, జనరల్ వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా యూనియన్ బ్యాంక్ విశ్రాంత జనరల్ మేనేజర్ డాక్టర్ కార్యంశెట్టి లూర్దురాజు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేసేందుకు ప్రతి ఏడాది వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు తన వంతు సహకారాన్ని అందించడంలో ఎంతో తృప్తిగా ఉందన్నారు. 429 మందికి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లుఈ క్యాంపు ద్వారా చేయించుకున్నట్లు తెలిపారు.మండల టిడిపి అధ్యక్షులు ఆర్తిమల్ల రమేష్ మాట్లాడుతూ డాక్టర్ రాజు పెదకూరపాడు ప్రాంతానికి నాడు యూని యన్ బ్యాంక్ రావడంలో ప్రధాన పాత్ర పోషించాలని వైద్య శిబిరాల ద్వారా వేలాదిమందికి సేవలం దిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మన్మోహన్, దంత వైద్య నిపుణులు డాక్టర్ మధుసూదన్, విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ కోరాబత్తిన రత్తయ్య, డాక్టర్ బి వెంకటేశ్వర్లు, డాక్టర్ నాగేశ్వరరావు ,డాక్టర్ ప్రసాద్ ఇండస్ట్రియల్ లిస్ట్ సామినేని ఫణి కుమార్, పావులూరి హరీష్, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామగోపాల్ రావు, గల్లా బాబురావు, సర్పంచ్ గుడిపూడి రాజు, మాజీ సర్పంచ్ భాష్యం ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతిని కూడా కల్పించారు. డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 5 వందల 59 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 429 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు నిర్ధారించారు.వీరికి పెదకాకాని లోని శంకర కంటి ఆసుపత్రిలో ఈ నెల 15వ తేదీ వరకు విడతల వారీగా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తారని శంకర కంటి వైద్య నిపుణులు డాక్టర్ దీక్ష, కోఆర్డినేటర్ సైదులు తెలిపారు.

# నమ్మకంతో కష్టపడే ప్రతీ ఒక్కరినీ గుర్తుపెట్టుకొనే మహా నాయకుడు పవన్ కల్యాణ్

### శాసనమండలి సభ్యునిగా తనకు అవకాశం ఇచ్చినందుకు పవన్ కల్యాణ్ కు సదా కృతజ్ఞతలు.

### జనసేన మీడియా హెడ్ పిడుగు హరిప్రసాద్.



**గుంటూరు : జులై 7( ఆంధ్రపత్రిక ):** నమ్మకం, విధేయత, అంకితభావంతో కష్టపడి పనిచేయటం ద్వారా జనసేన అధినేత పవన్ కల్యాణ్ మనసు గెలుచుకోవచ్చని జనసేన మీడియా హెడ్, పవన్ కల్యాణ్ రాజకీయ వ్యక్తిగత కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే కోటాలో జనసేన నుంచి శాసనమండలి సభ్యునిగా నియమితులైన హరిప్రసాద్ ను ఆదివారం గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ పార్టీ కోసం నిజా యితీగా కష్టపడే ప్రతీ ఒక్కరినీ గుండెల్లో పెట్టుకొని చూసుకునే మహా నాయకుడు పవన్ కల్యాణ్ అంటూ కొనియాడారు. దేశం కోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రతినిత్యం పరితపించే పవన్ కల్యాణ్ బాటలో ముందుకు సాగుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. ప్రజలు తనపై పెట్టిన బాధ్యతను, నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు జనసేనాని ప్రతీక్షణం కష్టపడుతున్నారని తెలిపారు. కొన్ని తరాలు గుర్తుంచుకునేలా అవినీతి లేని జవాబుదారీతనంతో కూడిన పారదర్శక సుపరిపాలనను పవన్ కల్యాణ్ ప్రజలకు అందించనున్నారని పేర్కొన్నారు. ఎంతో ఉన్నతమైన బాధ్యతతో కూడిన శాసనమండలి సభ్యునిగా తనకు అవకాశం ఇచ్చిన పవన్ కల్యాణ్ కు తానెప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటానని హరిప్రసాద్ అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ జనసేన ఆవిర్భావం నుంచి పవన్ కల్యాణ్ వెంట నడిచిన హరిప్రసాద్ శాసనమండలి సభ్యునిగా ఎన్నికవటం పార్టీ శ్రేణులందరికీ ఆనందదాయకంగా ఉందన్నారు. పవన్ కల్యాణ్ ని నమ్మి వెంట నడిచిన వారికి ఎప్పటికైనా న్యాయం జరుగుతుంది అనటానికి హరిప్రసాద్ కు ఎమ్మెల్సీ పదవి దక్కటమే ప్రత్యక్ష నిదర్శనమన్నారు. నమ్మకానికి , విశ్వాసానికి, విధేయతకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచే హరిప్రసాద్ తమకు స్ఫూర్తి దాయకమని ఆళ్ళ హరి అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత బీ వీ పట్టాభిరాం రచించిన చాణక్య తంత్రం పుస్తకాన్ని జనసేన నాయకులు సయ్యద్ షర్ఫుద్దీన్, నాజర్ వలి, గద్దం రోశయ్యలు హరిప్రసాద్ కు అందించారు. కార్యక్రమంలో రఫీ, ఫణి, హేమంత్, తేజ ,అశోక్ రెడ్డి, సాయి పాల్గొన్నారు.

# సమాజంలో వైద్యం పొందటానికి పేదరికం అడ్డం కాకూడదు



**గుంటూరు , జులై 7( ఆంధ్రపత్రిక ):** వైద్యం పొందటానికి పేదరికం అడ్డం కాకూడదని ఆంధ్ర ప్రైమ్ హాస్పటల్ వైద్యులు అన్నారు. ఆదివారం నందివేలుగు గ్రాంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆవరణలో బొడ్డు వెంకట సుబ్బయ్య కల్యాణ మండపం లో ఎంపిటిసి తిన్నలూరి విజయలక్ష్మి మరియు ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్ గుంటూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ వైద్యులు డా.అచ్చంశెట్టి అన్వేష్ కుమార్, డా.జల్లెపల్లి తేజస్వి, డా.కాసుల సాయి రాజశేఖర్, డా.పవన్ బడుగు, డా.జి.మాధవి లత, డా.మంగిశెట్టి విజయ కృష్ణ,డా. రినా, డా.సాగర్, డా.బూసిరెడ్డి విశ్వ,డా.దేదీప్య, మరియు సిబ్బంది కలిసి 380 మందికి వివిధ రకాల వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్ వారు అనేక ఉచిత మెగా మెడికల్ క్యాంప్ లు నిర్వహించి ఎందరో పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఎంపిటిసి తిన్నలూరి విజయలక్ష్మి అన్నారు. ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్ వారు నిర్వహిస్తున్న ఉచిత మెగా మెడికల్ క్యాంప్ లో నేను కూడా భాగస్వామ్యం అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# విద్య ద్వారానే విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి సాధ్యం

### ప్రొఫెసర్ కందేపి సురేంద్రనాథ్



**గుంటూరు , జులై 7( ఆంధ్రపత్రిక ):** సృష్టికర్త విశ్వకర్మ వారసులుగా మానవ నాగరిక సమాజానికి కావలసిన అన్ని రకాల పనిముట్లను అందించిన విశ్వబ్రాహ్మణులు ఆధునిక సమాజంలో మనుగడ సాధించాలంటే కీర్తిశేషులు పండిత గానాల రామమూర్తి స్ఫూర్తితో విద్యావంతుల వటం తప్పనిసరి అని విశ్రాంత అధ్యాపకులు ప్రొఫెసర్ కందేపి సురేంద్రనాథ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక అరండల్ పేట విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో శ్రీ విశ్వకర్మ పేద విద్యార్థి సంక్షేమ సంఘం 27వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని దయా హృదయ సేవా సమితి అధ్యక్షులు అమృతలూరి వీరబ్రహ్మేంద్రరావు, స్వర్ణ శిల్పి శంభాన వీరభద్రా చారి, లఘు చిత్రాల నిర్మాత, దర్శకులు గన్నే వాసుదేవరావు, విశ్రాంత ఉపాధ్యాయులు సిహెచ్ వెంకట వసంతరావులను ఘనంగా సన్మానించిన అనంతరం పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు ఉపకార వేతనాలు, నోటు పుస్తకాలు, ఇతర విద్యా ఉపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు గోనుగుంట్ల శేషగిరిరావు మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా దాతల సహకారంతో నగరంలోని పేద విశ్వబ్రాహ్మణ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్నాల శివ ప్రసాద్ సభకు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో దుగ్గిరాల సబ్ రిజిస్ట్రార్ అద్దంకి నవకుమార్, సంఘ కార్యదర్శి కటేవరపు కృష్ణారావు, కోశాధికారి చిత్రావూరి సుధీర్ బాబు, ఇంజనీర్ కందేపి వెంకటరావు, కందుకూరి లక్ష్మీనారాయణ, అంగలకుదుటి సుశీల, ఇంజనీర్ కందేపి వెంకటరావు, మేదూరి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక వైద్య సౌకర్యాలతో సాయి ఆరిక హాస్పిటల్ నుతన ప్రారంభోత్సవం



**గుంటూరు : జులై 7( ఆంధ్రపత్రిక ):** గుంటూరు నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో అన్ని రకాల వైద్య సేవలుతొ గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ దగ్గరలో విశాలవంతమైన ప్రాంగణంలో ముఖ్యంగా ఆర్థోపెటిక్ పీడియాట్రిక్ సంబంధి ంచిన ప్రత్యేక వైద్య సేవల ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ప్రముఖ ఆర్థోపె టిక్ సర్జన్ డాక్టర్ జి.వి.ఎస్ రాహుల్ రెడ్డి, ప్రముఖ పీడి యాట్రిషన్ డాక్టర్ వి.హారి ప్రియాంక తెలియజేశారు. ఆదివారం గుంటూరు నగరంలో నూతనంగా సాయి ఆరిక మల్టీస్పెషల్టి హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ డాక్టర్ జి.వి.ఎస్ రాహుల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గుంటూరు నగరంలో మొట్ట మొదటిసారిగా అన్ని రకాల అత్యాధు నిక సౌకర్యాలతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆర్థోపెటిక్ వైద్య సేవలను అందించేందుకు నూతనంగా హాస్పట ల్ ప్రారంభించడం జరిగిందని హాస్పటల్ నందు అత్యాధునిక ఆపరేషన్ థియేటర్, ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ఎమర్జెన్సీ వైద్య సేవలు మరియు పీడియాట్రిక్ సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలతో పాటు ముఖ్యంగా నియోనాటలజీ ఇంటెన్సివ్ కేర్ యూ నిట్ ఏర్పాటు చేయడం జరిగింది అని అప్పుడే పుట్టిన పిల్లలకు సంబంధించిన అన్ని రకాల ఎమర్జెన్సీ వైద్య సేవలు కూడా అందుబాటులోకి తీసుకురావటం జరిగింది అని తెలిపారు. ఈ హాస్పటల్ నందు జనరల్ సర్జన్, పల్మనాలజీ, ఆర్థోపెటిక్, పీడి యాట్రిక్, జనరల్ మెడిసిన్ వంటి వైద్య సేవలతో పాటు అత్యవసర వైద్య సేవలు కూడా అతి తక్కువ ధరల్లో అత్యాధునిక పద్ధతుల్లో అందించడం జరుగుతుందని తెలియజేశారు. ముఖ్యం గా అన్ని రకాల వైద్య సేవలు కూడా ఒకే చోట అందించేందుకు ఆర్టీసీ బస్టాండ్ కు దగ్గరలో అతిపెద్ద హాస్పటల్ నూతనంగా ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు, బంధుమిత్రులు, స్నేహితులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# జంగాలపల్లిలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ వ్యవస్థాపక దినోత్సవం



**మైలవరం, జూలై 7 (ఆంధ్రపత్రిక):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 30వ వ్యవస్థా పక దినోత్సవాన్ని మైలవరం మండలం చంద్రగూడెం శివారు జంగాలపల్లి లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో అభిమానులు ఏర్పా టు చేసిన కేకును ఢిల్లీలోని శ్రీ వెంకటే శ్వర విశ్వ విద్యాలయం కెమిస్ట్రీ ప్రొఫెసర్ కలపాల విజయ్ కుమార్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఏ బి సి డి వర్గీకరణ కోసం స్వార్థాన్ని విడచి జాతి అభివృద్ధి కోసం, ఔన్నత్యం కోసం ఎంతో కృషిచేసిన చేస్తున్న మంద కృష్ణ మాదిగను ప్రత్యేకంగా వీరు అభినందించారు. ఆయన ఆశయాలు లక్ష్యాలు ప్రస్తుత ప్రభుత్వాలు ఆమోదించాలని కోరారు. ముఖ్యంగా వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ 6000 ఇచ్చేదానికి మంద కృష్ణ మాదిగ చేసిన కృషిని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జంగాలపల్లి లోని మెట్రోపాలిటన్ మిషన్ చర్చ్ పాస్టర్ గాలంకి ఆదం పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ ఎంఆర్పిఎస్ నాయకులు ఓలేటి కన్నయ్య, వేల్పుకొండ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కొలిక పూడి శ్రీనివాసరావు దంపతులు



**తిరువూరు ,జూలై 7 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికలఅనంతరం ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు కుటుంబ సభ్యు లతో కలిసి ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధి లో మొక్కలు తీర్చుకొని స్వామివారిని దర్శించుకున్నారు.కొలిక పూడి శ్రీనివాసరావు దంపతులను ఆలయంలోని అర్చకులు మర్యాదపూర్వకంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే తిరువూరు నియోజవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే తిరుమల శ్రీవారి దీవెనలు తిరువూరు నియోజకవర్గ ప్రజలకుపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు.

# సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడ్పడాలి

## టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు, ఐఏఎస్



**గుంటూరు , జులై 7( ఆంధ్రపత్రిక ):** నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు, ఐఏఎస్ కొని యాడారు. జులై 7వ తేదీ, ఆదివారం గుంటూరు పెన్షనర్స్ అసోసియేషన్ హాల్ లో నేస్తం మొదటి వార్షికోత్సవ ఉత్సవానికి ముఖ్య అతిథిగా వారు హాజరై నేస్తం సభ్యులను ప్రశంసించారు. ఎక్కువమంది శ్రేయోభిలాషులు ఎవరికి ఉంటారో వారే అసలైన ధనవంతులని వారు తెలిపారు. సమాజంలో బాగుంటేనే మనం బాగుంటామని హితవు పలికారు. విశిష్ట అతిథిగా హాజరైన కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఇ.వి. నారాయణ మాట్లాడుతూ మనం మంచిని మాత్రమే గ్రహించాలని, సమాజంలో మనం ప్రతి ఒక్కరికి రుణపడి ఉన్నా మనే భావనతో సేవ చేయాలని తెలిపారు. సేవా రంగంలో ఓపికదే ప్రధాన పాత్ర అని వారు తెలియజేశారు. గౌరవ అతిధులుగా డాక్టర్ జొన్నలగడ్డ యాస్మిన్, డాక్టర్ రేవూరి హరికృష్ణ, శ్రీ జి సాయి కృష్ణ శ్రీనివాస్ హాజరై నేస్తం చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలలో తాము కూడా భాగస్వామ్యం అయినందుకు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో నేస్తం ఆధ్వర్యంలో వందకు పైగా సేవా కార్యక్ర మాలు నిర్వహించడంలో దాతల ఆర్థిక సాయం మరియు సభ్యుల సమయ దానం మరువలేనిదని తెలిపారు.

నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ కష్టాన్ని గుర్తించే నేత్రం, కన్నీటిని తుడిచే హస్తం మా నేస్తం అని తెలిపారు. గుంటూరు నగరంలో పిల్లలకు, వృద్ధులకు నిస్వార్థంగా సేవలంది స్తున్న అనాథాశ్రమ, వృద్ధాశ్రమ నిర్వాహకులను ఈ వేదికపై అతిథు ల చేతుల మీదగా సత్కరించారు.

కనుల పండుగగా జరిగిన ఈ వేడుకలో నేస్తం కుటుంబ సభ్యులు త్రిపుర సుందర రావు, కె రమణ, కె సత్యనారాయణ, షరీఫ్, సుబ్రహ్మణ్యం ఉమామహేశ్వర రావు, శ్రీనివాస్, గోపాల్, చంద్రశేఖర్ రెడ్డి, కన్నా రెడ్డి మరియు ఇతర శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 ఏళ్ల వార్షికోత్సవ వేడుకలు



**బొల్లాపల్లి , జులై 7( ఆంధ్రపత్రిక ):** మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల నుంచి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి మాదిగల కి అబిసిడిడ్ వర్గీకరణ తెప్పించాలని పోరాడుతున్న వ్యక్తి మంద కృష్ణ మాదిగ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం బొల్లాపల్లి మాదిగ పల్లె మాలపాడు మాదిగ పల్లె రేవేడి చేర్ల గేరికపాడు మదిగ పల్లె రామలాపురం మాదిగ పల్లె గండి గానవల మాదిగగా పల్లె ఈ పాలేలలో జెండాలు ఆవిష్కరించడం జరిగింది. ప్రధాన మంత్రి మోడీ మన ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 ఎలక్షన్స్ ముందు మేము గెలిస్తే మీకు అబిసిడి వర్గీకరణ చేస్తాం అని ఈ మాదిగలకు జామి ఇవ్వడం జరిగింది. అందుకు మంద కృష్ణ మాదిగ గారు ఈ రాష్ట్రం లో ఉన్న మండిగల అందరికీ టి.డి.పి. కి ఓట్లు వేసి గెలిపించడం జరిగింది అందుకు అని మేం అందరం కలిసి ఓట్లు వేయడం జరిగింది అని దాసరి కోటేశ్వరరావు అన్నాడు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కనకరాజు నాసరయ్య, మన్నెం బుద్దయ్య,శిఖ కోటేశ్వరరావు, శిఖ రామయ్య,. దుప్పటి బాబు, స్వర్ణ నాగయ్య, పత్రా లింగయ్య, పత్రా రాంబాబు, మాదసు లాబాను,ఎనిబర్ల ప్రభు, ప్రభుదాసు,బుజ్జలపూడి వెంకయ్య, మన్నెం వెంకయ్య,మన్నెం నాని,.ఎనిబెర్ల మాసియ్య,ఎనివర్ల ప్రసాద్,ఎనివార్ల పిచ్చయ్య,నోముల బాల్య,.మల్లవరపు నాసర్య, లంజపల్లి మరియదాసు,మదాసు బోసాను, మదసు బుజ్జి తడి తరులు పాల్గొన్నారు.

# మానవత సేవలు మరువలేనివి

## మానవత శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**కొయ్యలగూడెం జూలై 7 (ఆంధ్రపత్రిక):** కొయ్యలగూడెంలో మానవత మండల శాఖ సభ్యులను అభినందిస్తున్న కార్యవర్గం మానవత శాఖ ద్వారా ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో సేవా కార్యక్ర మాలు మరింత విస్తృతం చేయనున్నట్లు సంస్థ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా నియమితులైన మాటూరి సుధీర్,ప్రధాన కార్యదర్శి కంభంపాటి వెంకట సాయి కృష్ణలు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి కన్నాపురం రోడ్డులోని వాసవీ ఆడిటోరియంలో మానవత మండల శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రజలకు విశేష సేవలు అందిస్తూ పేద విద్యార్థులకు,అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థికపరంగా సహకరిస్తుందని, ఈ విధానాన్ని మున్ముందు కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు.కోశాధికారిగా మోటమర్రి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎం.రామకృష్ణ, టి.చంటి,వంకదారి సర్వేశ్వరరావు, ఎస్బీజీ శేఖర్,మట్ట శ్రీనివాసరావు, వై.ఉమా మహేశ్వరరావు,ఇతర కార్యవర్గ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా వీరిని ప్రజా ప్రతినిధులు,సంస్థ సభ్యులు పూలమాల వేసి అభినందించారు.

# ఎంపీ,ఎమ్మెల్యేకు ఘనస్వాగతంలో టీడీపీ శ్రేణులు



**కె.కోటపాడు,జులై 7(ఆంధ్రపత్రిక):** అనకాపల్లి పార్లమెంట్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశాక తొలిసారిగా మండలానికి ఆదివారం మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తితో కలిసివచ్చిన ఎంపీ సి.ఎం. రమేష్ కు మండలంలోని చౌడువాడలో ఘన స్వాగతం పలకడానికి పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. చౌడువాడలో సర్పంచ్ దాడి ఎరుకునాయుడు ఆధ్వర్యంలో మహి ళలు పూలతో ఎంపీ, ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ప్రజలకు అనకాపల్లి ఎంపీ సి.ఎం .రమేష్ అభివాదం చేసిన నమ స్కరించారు.

అనంతరం గుల్లేపల్లిలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాళ్ల పల్లి దేము దుబాబు ఆధ్వర్యం లో గ్రామస్తులు ఘనంగా ఆహ్వానం పలికారు.ఈ కార్య క్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కశిరెడ్డి దేముడుబాబు, టీడీపీ నాయకులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.చౌడువాడలో స్వాగత కార్యక్ర మాల్లో పాల్గొడానికి మండలంలో పలు గ్రామాల నుండి వెళ్ళిన కూటమి శ్రేణులలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి, కింతాడ టీడీపీ అధ్యక్షుడు కన్నూరు సూర్యనారాయణ ఉన్నారు.

# ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో గుర్రపు వాగు పూడికతీత పనులు ప్రారంభం



**తిరువూరు జూలై 7 (ఆంధ్రపత్రిక):** తిరువూరు మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలోని గుర్రపు వాగుగండ్లుమరియు కాలవ పూడిక తీత పనులను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతన సొంత నిధులతో ఆదివారం మరమత్తు పనులు చేపట్టారు.ఈ పూడిక తీత పనులను ఎంపీటీసీనామగోపాల్ మరియు మాజీ నీటి సంఘం అధ్యక్షుడు దొడ్డ మాధవరావు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.

ఈ కాలువకు పూడిక తీయడం వల్లగొల్లగూడెం ముష్టికుంట్ల చింతలపాడు కొమ్మరెడ్డిపల్లి చెరువులకు నీరు చేరడం వలన సుమారుగా 1000 ఎకరాలకు సాగునీరు అందిం చడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గత ఐదు సంవత్స రాల నుండి పట్టించుకున్న నాయకుడే లేడని ఈ విషయాన్ని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు తెలియజేయడంతో స్పందించి వెంటనే పనులు ప్రారంభించండి అని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతలపాడు గ్రామ సర్పంచ్ చాట్ల దానయ్య రైతులు పాల్గొన్నారు.

# నేడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) ప్రారంభం.!

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం,జులై 7( ఆంధ్రపత్రిక ):**8వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ చిలుకూరి రామ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ చేరిక



**రౌతులపూడి ,జులై 7( ఆంధ్రపత్రిక ):** రౌతులపూడి మండలం ములగపూడి, గ్రామానికి చెందిన లవుడు శ్రీనివాసరావు ఈరోజు వై సీ పి పార్టీకి రాజీనామా చేసి బిజెపి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ మరియు రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరి సమక్షంలో కాకినాడ జిల్లా పార్టీ ప్రెసిడెంట్ చిలుకూరి రామ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో పలువురు నాయకులు ఈ రోజు జాయిన్ అవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో లవుడు శ్రీనివాస రావు, ఎం. వెంకటరమణ, ఏసు, రాము, పాల్గొన్నారు.

# చెన్నేకొత్తపల్లిలో ఘనంగా మందకృష్ణ మాదిగ 60 వ జన్మదిన వేడుకలు

### వైభవంగా ఎం. ఆర్.పి.ఎస్ 30 వసంతాలు ఆవిర్భావ దినోత్సవ.వేడుకలు.






**చెన్నేకొత్తపల్లి జులై 7( ఆంధ్రపత్రిక):** ఎం.ఆర్ పి. ఎస్ వ్యవస్థాపకులు శ్రీ మందకృష్ణ మాదిగ వారి యొక్కవయసు 59 సంవత్సరాలు పూర్తి చేసుకొని 60 వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా , అలాగే ఎం.ఆర్ పి ఎస్ 30 వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భాలను దృష్టిలో పెట్టుకొని, ఉమ్మడి అనంతపురం జిల్లా ఎం.ఎస్.పి. ప్రధాన కార్యదర్శి దామాజిపల్లి ఆదినారాయణ మాదిగ ఆధ్వర్యంలో ఈ యొక్క వేడుకలను స్థానిక డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ గారి విగ్రహం అవరణములో ఎం ఆర్ పి ఎస్, అలాగే ఎం.ఎస్.పి నాయకుల సమక్షంలో ఘనంగా మందకృష్ణ మాదిగ యొక్క జన్మదిన వేడుకలు, అలాగే ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఎం ఆర్ పి ఎస్ పథకావిష్కరణ చేశారు. అలాగే కేక్ ను కట్ చేసి జై మందకృష్ణ మాదిగ, జై ఎం ఆర్ పి ఎస్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి, దామాజిపల్లి, న్యామద్దెల, పైలబోయాలపల్లి గ్రామాలకు చెందిన యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 ఏళ్ల వార్షికోత్సవ వేడుకలు



**విజయవాడ, జులై 7( ఆంధ్రపత్రిక ):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 ఏళ్ల మరియు "మందా. కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా వాడ వాడలా జెండా ఆవిష్కరణలు, కేకు కటింగుల తో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.పేరెల్లి. ఎలీషా మాదిగ (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) మందా కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి– 30 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పేటలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జులై–7, 1994 లో గాని మందా కృష్ణ మాతిగ గారు స్థాపించిన "మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి" ఆనాటి నుండి ఈ నాటి వరకు 30– ఏళ్ల సుదీర్ఘ కాలంలో ఎస్సీ– రిజర్వేషన్ల వర్గీకరణ ప్రధాన లక్ష్యంగా పోరాటం చేస్తుంది. ఒక వైపు వర్గీకరణ కోసం పోరాటం చేస్తూనే ఇంకో మరోవైపు సమాజం కోసం చాలా పోరాటాలు చేసింది. ఆ పోరాటం యొక్క ఫలితాలే ఆరోగ్య శ్రీ కార్డు, రేషన్ బియ్యం పెంపు, వృద్దులు – వితంతువుల పెంఛన్లు పెంపు మరియు దిహ్యాంగుల పెంఛన్లు 6000/- రూపాయలకు పెంపు. ఇలా మందా కృష్ణ మాదిగ మాతిగ జాతి భష్యత్తు కోసం, సామాజంలో బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేశారు. ఆయన పోరాటం వల్ల ఒకప్పుడు కులం పేరు కూడా చెప్పుకోలేని స్థాయి నుంచి మేము మాదిగం అని గర్వంగా చెప్పుకొనే స్థాయిలో ఉద్యమాన్ని నడిపారు.ఒకప్పుడు రాజకీయ పార్టీలకి మాత్రమే జెండాలు ఉండేవి. మొట్ట మొదటిగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో కుల సంఘంగా ఏర్పడిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితికి మంద కృష్ణ మాదిగ జెండాను రూపొందించి, ఎన్నో దళిత, కుల సంఘాలుకు జెండాను రూపొందించుకోవడానికి ఆదర్శంగా నిలిచారు. ఈ సమాజంలో ఉండబడే బలహీన వర్గాల ప్రజలందరికి ధైర్యాన్ని నింపి అండగా నిలిచింది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఈ రాష్ట్రంలో రాజకీయ పార్టీలకు దీటుగా ప్రతి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నిర్మాణాలు ఉన్నాయి. ఒకప్పుడు చిన్న గ్రామంలో మొదల్కె ఈనాటి పోరాటాలు చేసి, ఎన్నో ఫలితాలు సాధించి భారత దేశంలోనే మహోన్నతమైన ఉద్యమంగా నిలిచింది. అంటే దానికి కారణభుతుడు మందకృష్ణ మాదిగ ఈనాడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవంతో పాటు, మందకృష్ణ మాదిగ జన్మదినం వేడుక" సందర్భంగా విజయవాడ లో అన్ని ఏరియాలలో జెండా ఆవిష్కరణ మరియు కేకు కటింగ్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొప్పుల మల్లేశ్వర రావు, మామిడి, రాంబాబు, వేల్పుల, సురేష్, పేరెల్ల, ప్రభు కుమార్, చింతా గోపి, వెల్పుల శౌరి, డాక్టర్ వెంకటేశ్వర రావు. తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్‌ను కలిసిన పంచాయతి డిజిటల్ అసిస్టెంట్ యూనియన్ సభ్యులు



**అయినవిల్లి,జూలై 7 (ఆంధ్రపత్రిక):** డా.బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పంచాయతీ సెక్రటరీ గ్రేడ్ 6 (డిజిటల్ అసిస్టెంట్ ) యూనియన్ సభ్యులు అందరూ గౌరవ కార్మిక శాఖా మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఇందు లో సచివాలయం నందు వీరు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రమోషన్ చానల్,పే స్కేల్,గురించి అన్నిటి కంటే ముఖ్యంగా వీరికి ఉన్న ఉన్నతమైన టెక్నికల్ క్వాలిఫికేషన్స్ దృష్ట్యా మన రాష్ట్ర లో గల 35 ప్రభుత్వ శాఖల నందు జూనియర్ అసిస్టెంట్‌లు గా పదోన్నతి కల్పించాలని విన్నవించు కున్నారు. అలాగే అర్హత కలిగిన వారిని విద్యా శాఖ నందు కంప్యూటర్ టీచర్లు గా తీసుకోవాలని విన్నవించు కున్నారు. అన్ని విషయాలు పూర్తిగా విని సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ కొండా నాగ వెంకటేశ్వరరావు,మరియు కార్యవర్గ సభ్యులు జగడం కిరణ్,రామోజీ,అడ్డగల్ల శ్రీను, కడలి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి లాంటివారే.. అయినా పసిపిల్లలే..!

## మానసిక వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ విద్యార్థినులు, మహిళలు ర్యాంప్ వాక్ -నోరీస్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నూతన ఒరవడికి శ్రీకారం







**విజయవాడ,జూలై 7 (ఆంధ్రపత్రిక):** మానసిక వికలాంగులలో వయసు పైబడిన వారు ఎవరైనా పసిపిల్లలతో సమానం అని మిసెస్ న్యూజిలాండ్ తెలుగు యూనివర్స్(2020) సీతల్ ఆలమ్ అన్నారు. మానసిక వికలాంగుల సంక్షేమం కోసం ఆర్థిక భరోసా కల్పిస్తూ నోరీస్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం మహాత్మాగాంధీ రోడ్డులోని హెూటల్ లెమన్ ట్రీలో నిర్వహించిన ఫ్యాషన్ షో ఆద్యాంతం ఉత్సాహంగా సాగడంతో పాటు పలువురిని ఆలోచింపజేసింది. ర్యాంప్ వాక్ కార్యక్రమంలో భాగంగా వేస్ట్ మెటీరీయల్‌ను రిసైక్లింగ్ చేయడం ద్వారా రూపొందించిన వస్త్రాలు ధరించి నిర్వహించిన ష్యాషన్ షో లో వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులతో పాటు మహిళలు ఉత్సాహంగా పాల్గొని ర్యాంప్ వాక్ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిసెస్ నూజిల్యాండ్ సీతల్ ఆలమ్ మాట్లా డుతూ, మానసిక వికలాంగుల పట్ల జాలి చూపడం కన్నా ప్రేమను పంచాలని సూచించారు.

వారు ఎంత ఎదిగినా కూడా పసిపిల్లలతో సమానం అని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహి ంచడం ద్వారా వచ్చే ఆదాయం మొత్తాన్ని మానసిక వికలాంగులకు అందజేయడం వారిపట్ల ఉదారత చూపడంతో పాటు గొప్ప విషయమని నిర్వాహకులను కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఎల్లప్పుడూ తమ సహకారం అందిస్తామని, ఇటువంటి కార్యక్ర మాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ నిర్వహించాలని సూచించారు. ఈవెంట్ నిర్వహణ ద్వారా వచ్చిన ఆదాయం మొత్తాన్ని ఇండియా, న్యూజిలాండ్ దేశాల్లోని డిజేబుల్ ఛారిటీస్‌కు అందజేస్తామని నోరీస్ ఈవెంట్స్ ఛైర్మన్ ఆర్.పల్లవి తెలిపారు. కార్యక్రమంలో ఈవెంట్ ఆర్గనైజింగ్ బృందం సభ్యులు శివకుమారి, పాల రజని, టి.వి.నాగలక్ష్మి, తులసి, వాసు, కోచ్ అనిషా బేగం, తానియా, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు బ్యాంకులకు ఆర్‌బీఐ జరిమానా

(మొదటిపేజీ తరువాయి)

విధించిన బ్యాం కుల జాబితాలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ మాత్రమే కాకుండా.. గుజరాత్ రాజ్య కర్మచారి కోఆపరేటివ్ బ్యాంక్, రోహికా సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంక్ (బిహార్), నేషనల్ కో ఆపరేటివ్ బ్యాంక్ (మహారాష్ట్ర), బ్యాంక్ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ బ్యాంక్ (పశ్చిమ బెంగాల్) ఉన్నాయి. ఇందులో పంజాబ్ నేషనల్ బ్యాంకుకు ఆర్‌బీఐ ఏకంగా రూ. 1.31 కోట్ల జరిమానా విధించింది.పంజాబ్ నేషనల్ బ్యాంక్.. లోన్స్ అండ్ అడ్వాన్సులు వంటి వాటికి సంబంధించిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమాలను ఉల్లంఘించిన కారణంగా 2024 జులై 4న రూ. 1,31,80,000 జరిమానా విధించినట్లు తెలుస్తోంది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్‌లోని పలు నిబంధనలను పీఎన్‌బీ బ్యాంక్ ఉల్లంఘించినట్లు ఆర్‌బీఐ పేర్కొంది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత కొన్ని రోజులుగా నియమాలను ఉల్లంఘించిన బ్యాంకులపై చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ఇప్పటికి పలు బ్యాంకుల లైసెన్స్ రద్దు చేసింది, మరికొన్ని బ్యాంకులకు భారీ జరిమానా విధించడం జరిగింది. కాగా ఇప్పుడు భారీ జరిమానా చెల్లించాల్సిన బ్యాంకుల జాబితాలో తాజాగా మరో ఐదు బ్యాంకులు చేరాయి.

# అశ్లీల కంటెంట్‌కు అడ్డుకట్ట

(మొదటిపేజీ తరువాయి)

విజ్ఞప్తి చేసింది. దీనిపై ప్రధాని పెడ్రో శాంచెజ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 15 ఏళ్ల కంటే తక్కువ వయసు వారిలో సగం మంది అశ్లీల చిత్రాలను వీక్షిస్తున్నట్లు తేలిందని తెలిపారు. దీన్ని అడ్డుకు నేందుకు కొత్త ఆలోచనతో ముందుకు వచ్చినట్లు వెల్లడించారు. ఒక యాప్ను తీసుకొస్తున్నట్లు తెలిపారు.ఈ యాప్ను 'కార్టెరా డిజిటల్ బీటా' అనే పేరిట తీసుకొస్తున్నారు. స్థానికంగా దీన్ని 'పజాపోర్టే' అని పిలుస్తున్నారు. ఇది ఒక మొబైల్ వ్యాలెట్ గా పనిచేస్తుంది. దీన్ని ప్రభుత్వం జారీ చేసే ఐదు అధీకృత ధ్రువపత్రాల్లో ఏదో ఒక దానికి అనుసంధా నించాల్సి ఉంటుంది. త ద్వారా వయసు ధ్రువీకరిస్తారు. 18 ఏళ్ల కంటే తక్కువ ఉన్నవారికి యాక్సెస్ లభించదు. నిర్ణీత వయసు దాటిన వారికి నెలకు 30 క్రెడిట్లు అందజేస్తారు. ఒక్కో క్రెడిట్కు ఒక క్యూఆర్ కోడ్ జనరేట్ అవుతుంది. వాటి ద్వారా అశ్లీల చిత్రాల వెబ్సైట్కు యాక్సెస్ లభిస్తుంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. అడల్ట్ కంటెంట్ వెబ్సైట్లు కచ్చితంగా యూజర్ల వయసును ధ్రువీ కరించుకోవాల్సి ఉంటుంది. అందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ను మాధ్యమంగా వినియోగించుకోవాలి. అయితే, ఇది ఐచ్ఛికమే. కావాలంటే వెబ్సైట్లు ఇతర మార్గాల ద్వారా కూడా వయసును నిర్ధరించుకోవచ్చు. మైనర్ కాదని ధ్రువీకరించడం మాత్రం తప్పనిసరి. దీన్ని కచ్చితంగా అమలు చేసే బాధ్యతను ప్రభుత్వం నేషనల్ సైబర్ సెక్యూరిటీ ఇన్స్టిట్యూట్కు అప్పగించింది. ఈ పద్ధతిని సోషల్ మీడియా సైట్లకూ విస్తరించే యోచనలో అక్కడి ప్రభుత్వం ఉంది. ఈ మేరకు ఇప్పటికే ఆయా సంస్థలతో చర్చలు ప్రారంభించింది.దీన్ని కొన్ని వర్గాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఈ విధానంతో ప్రభుత్వమే అశ్లీల చిత్రాల వీక్షణకు అనుమతి ఇచ్చినట్లు అవుతుందని దుయ్యబడుతున్నాయి. స్పెయిన్ ప్రభుత్వం మాత్రం మైనర్లను రక్షించేందుకు ఇంతకంటే మెరుగైన మార్గం లేదని సమర్థించుకుంది. మరోవైపు తప్పుదోవ పట్టించే సమాచారం నుంచి పిల్లలను దూరంగా ఉంచాలనే ఐరోపా సమాఖ్య నిర్ణయానికి అనుగుణంగానే తాము కొత్త విధానాన్ని తీసుకొస్తున్నట్లు వెల్లడించింది. భవిష్యత్తులో దీన్ని ఇతర సభ్యదేశాలు సైతం అమలు చేసే అవకాశం ఉందని తెలిపింది.

# ఉక్రెయిన్ ప్రతిదాడులు..

(మొదటిపేజీ తరువాయి)

ముందు రష్యాలో ఈ పరిణామం చోటుచేసుకుంది.ఉక్రెయిన్ విద్యుత్ సరఫరా వ్యవస్థలే లక్ష్యంగా రష్యా కొంతకాలంగా దాడులకు తెగబడుతోంది. ఈ క్రమంలో సుమీ ప్రావిన్సుపై ఇటీవల వైమానిక దాడులు చేసింది. దీంతో లక్షల మంది చీకట్లో మగ్గిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా సుమి ప్రావిన్సు రాజధానికి నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో రష్యాపై ప్రతిదాడులకు దిగిన ఉక్రెయిన్.. వొరోనెజ్ ప్రాంతంపై డ్రోన్లతో విరుచుకుపడింది. మందుగుండు సామగ్రి ఉన్న గోదాములో మంటలు చెలరేగాయి.ఈ దాడుల్లో ప్రాణనష్టం ఏమీ జరగలేదని వొరోనెజ్ గవర్నర్ అలెగ్జాండర్ గుసేవ్ పేర్కొన్నారు. అయితే, కొన్ని ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నామన్నారు. అయితే, అక్కడ పేలుడు పదార్థాలు ఇంకా విస్ఫోటం చెందుతూనే ఉన్నాయని స్థానిక అధికారులు పేర్కొన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్రమోదీ జులై 8, 9 తేదీల్లో రష్యాలో పర్యటించనున్నారు. అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆహ్వానం మేరకు 22వ భారత్–రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. సమకాలీన ప్రాంతీయ వ్యవహారాలు, అంతర్జాతీయ అంశాలు కూడా వీరు చర్చించే అవకాశం ఉంది. 2019 తర్వాత మోదీ రష్యాకు వెళ్లడం ఇదే తొలిసారి.

# నేటి నుంచి అమల్లోకి ఉచితంగా ఇసుక

(మొదటిపేజీ తరువాయి)

అయ్యారు. అందులో భాగంగా ప్రభుత్వం విధి విధా నాలు రూపొందించింది. సోమవారం నుంచి ఈ విధానం అమల్లోకి రానుంది. గతంలో ఈ విధానం పైన విమర్శలు రావటంతో ఈ సారి ప్రభుత్వం పక్కగా అమలుకు నిర్ణయించింది. ఉచిత ఇసుక రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఇసుకను అందిం చడానికి రంగం సిద్ధమైంది. ఈ విధానంలో వినియోగదారులు గనుల శాఖకు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే, ఇసుకను మనుషులతో తవ్వి తీయిం చి, లారీల్లో లోడ్ చేయించి, తిరిగి డిపోలకు తరలించినందుకు గనుల శాఖకు కొంత ఖర్చవుతుంది. దీన్నే నిర్వహణ (ఆపరేషనల్) వ్యయంగా పిలుస్తారు. రీచ్‌లు, డిపోలకు మధ్య ఉండే దూరాన్ని బట్టి ఈ ఫీజులను ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా ఉంటాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బీ1–కేటగిరీ ఇసుక రీచ్‌లే ఉన్నాయి. వీటిల్లో యంత్రాలను ఉపయోగించరు. మనుషులే ఇసుక తవ్వి ట్రాక్టర్ లేదా లారీల్లో లోడ్ చేస్తారు. మార్గదర్శకాలు దీనికయ్యే ఖర్చులతో పాటు రీచ్ నుంచి డిపోకు ఇసుకను తరలించడానికి అయ్యే రవాణా చార్జీలను కూడా వినియోగదారులే భరించాలి. జిల్లా కలెక్టర్లు, గనుల శాఖ అధికారులతో కూడిన జిల్లా ఇసుక కమిటీలు ఈ ఫీజులను నిర్ణయించనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 83 బీ1–కేటగిరీ రీచ్‌ల పరిధిలో ఇసుక డిపోలున్నాయి. ఇవి 18 జిల్లాల్లో ప్రతిమ ఇన్‌ఫ్రా, 8 జిల్లాల్లో జీసీకేసీ కంపెనీల నియంత్రణలో ఉన్నాయి. ఆ కంపెనీల ప్రతినిధుల సమక్షంలో గనుల శాఖ అధికారులు ఇసుక నిల్వలను తనిఖీ చేశారు. మొత్తం 43 లక్షల టన్నుల ఇసుక ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. డిపోల్లో ఉన్న ఈ ఇసుకను సోమవారం నుంచి ప్రజలకు ఉచితంగా అందించనున్నారు. రోజుకు ఒక్కొక్కరికి సగటున 20 టన్నుల ఇసుక మాత్రమే సరఫరా చేయాలని విధివిధానాల్లో పొందుపరిచారు.

# అండగా ఉంటాం

(మొదటిపేజీ తరువాయి)

పర్యటనలో ఉన్నారు. నేడు రెండు రోజు. ఈ సందర్భంగా ఆయన రాయలసీమకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో వరుస సమావేశాలను నిర్వహిస్తోన్నారు. ఓటమికి గల కారణాలపై విశ్లేషిస్తోన్నారు. తన పర్యటనలో భాగంగా జగన్ పులివెందులలో ప్రజా దర్బార్‌ను నిర్వహిం చారు. భాకరాపేటలో గల జగన్ క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఏర్పాటైంది. పార్టీకి చెందిన కడప లోక్‌సభ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, పులివెందుల వైఎస్ఆర్సీపీ నాయకులు సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్ రెడ్డి, కొరుముట్ల శ్రీనివాసులు, రాయలసీమ జిల్లాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు పాలొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులతో జగన్ మమేకం అయ్యారు. వారందరినీ పేరుపేరునా పలకరించారు. వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. అన్ని రకాలుగా పార్టీ వారికి అండగా ఉంటుందని అన్నారు. కలిసి కట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలుగుదేశం నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా దాడులకు పాల్పడుతూ భయాందోళన వాతావరణం సృష్టిస్తోన్నారని, చంద్రబాబే దగ్గరుండి మరీ దాడులు చేయిస్తున్నాడని జగన్ ఆరోపించారు. అలవికాని హామీలను ఇచ్చి, వాటిని నెరవేర్చలేక ఇలా దాడులు సాగిస్తోన్నారంటూ జగన్ ధ్వజమెత్తారు. రైతు భరోసా అందట్లేదంటూ ఈ సందర్భంగా పలువురు రైతులు జగన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్ని కష్టాలు ఉన్నా తమ ప్రభుత్వంలో క్రమం తప్పకుండా రైతు భరోసా మంజూరు చేశామని వారికి గుర్తుచేశారు. అమ్మకు వందనం పథకం ఏమైందో తెలియట్లేదని, ఎప్పుడు అమలవుతుందో కూడా అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని జగన్ అన్నారు. ఎన్నికల్లో కూటమి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యతను తాము తీసుకుంటామని జగన్ చెప్పారు. చట్టసభలో రాష్ట్ర ప్రజల గొంతును వినిపిస్తామని అన్నారు. 2014లో ఇదే కూటమి అధికారంలో ఉన్నప్పుడు అబద్ధపు హామీలను ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడూ అదే బాటలో కూటమి ప్రభుత్వం వెళ్తోందంటూ మండిపడ్డారు.

# బంగాళాఖాతంలో వరుసగా ఆవర్తనాలు

(మొదటిపేజీ తరువాయి)

వరుసగా మూడు అల్పపీడనాలు ఏర్పడబోతున్నట్లు తెలిపింది. దీనివల్ల రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, జులై నెలలో ప్రతిచోటా జూన్ నెలకంటే అధికంగా వర్షపాతం నమోదవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వర్షాలు అన్నదాతలకు కలిసివస్తాయని భావిస్తున్నారు. 5వ తేదీన ఏర్పడిన అల్పపీడనం తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఈనెల ఐదోతేదీన అల్పపీడనం ఏర్పడింది. ఇది శనివారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఏపీ తీరంలో సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించింది. ఇది మరింత బలపడి అల్పపీడనంగా మారుతుందని, ఆది, సోమవారాల్లో ఒకటి, రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు, మిగతా ప్రాంతాల్లో సాధారణ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని రాయలసీమ జిల్లాల్లో మోస్తరు వానలు పడతాయని పేర్కొన్నారు. ఈ అల్పపీడనానికి తోడు ఈనెల 15వ తేదీన బంగాళాఖాతంలో మరో అల్ప పీడనం ఏర్పడి, రాష్ట్రం వైపుగా వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనితర్వాత 23వ తేదీన కూడా మరో అల్పపీడనం ఏర్పడి అది వాయుగుండంగా మారుతుందని, అది కూడా ఏపీవైపు వస్తుందని భావిస్తున్నారు. బంగాళాఖాతంలో వరుసగా ఆవర్తనాలు ఏర్పడి అవి అల్పపీడనాలుగా మారడం జరుగుతోందని, వీటి ప్రభావంతో జులై నెలలో విస్తారంగా వర్షాలు కురియబోతున్నాయని అధికారులు చెప్పారు. అధిక వర్షపాతాన్ని నమోదు చేసే అవకాశం ఉందని ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఈ వానలవల్ల రైతులకు మేలు కలగనుంది.

# ఎపి,తెలంగాణ నాకు రెండు కళ్లు

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు తొలిసారి వచ్చారు. కార్యకర్తలు, నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు.“ఆత్మీయులను కలిసి అభినందనలు తెలియజేయాలని వచ్చాను. మీ అభిమానం చూస్తుంటే నాకు ఉత్సాహం వస్తుంది. ఏపీలో విజయానికి తెలంగాణ తెదేపా శ్రేణులు పరోక్షంగా కృషి చేశారు. వారందరికీ ధన్యవాదాలు. ఎన్టీఆర్ అనేక పరిపాలనా సంస్కరణలు తీసుకొచ్చారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఆయన. తెలంగాణలో అధికారంలో లేకున్నా కార్యకర్తలు పార్టీ వదల్లేదు. పార్టీ నుంచి నాయకులు తప్ప కార్యకర్తలు వెళ్లలేదు. తెలుగుజాతి ఉన్నంతవరకు తెదేపా జెండా రెపరెపలాడుతుంది. సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుని మళ్లీ అధికారంలోకి వచ్చాం. నన్ను జైల్లో పెట్టినపుడు తెదేపా శ్రేణులు చూపించిన చొరవ మరువలేను. ప్రపంచంలోని చాలా దేశాల్లో నా అరెస్ట్ కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. ఆ సమయంలో గచ్చిబౌలిలో నిర్వహించిన సభను నేను మరిచిపోలేను. హైదరాబాద్లో నాకు మద్దతుగా నిర్వహించిన ఆందోళన లను టీవీలో చూసి గర్వపడ్డా.నాలెడ్జ్ ఎకానమీకి తెదేపా హయాంలో నాంది పలికాం. నా తర్వాత కాంగ్రెస్, భారాస అభివృద్ధిని కొనసా గించాయి. విభజన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నాను. దాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. ఆయనకు మరోసారి కృతజ్ఞతలు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరముంది. తెలుగు భాష, జాతి ప్రయోజనాలను పరిరక్షించుకోవాలి. ఏపీ, తెలంగాణ అభివృద్ధే తెదేపా ధ్యేయం. ఇరు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువ. ఇచ్చిపుచ్చుకునే ధోరణితోనే సమస్యలు పరిష్కారమవుతాయి. తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయి. సిద్ధాంతపరంగా ఆలోచనలు వేరుగా ఉన్నప్పటికీ తెలుగుజాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తాం. 2019 తర్వాత ఏపీలో విధ్వంస ప్రభుత్వం వచ్చింది. విభజన కంటే వైకాపా పాలనతో జరిగిన నష్టమే ఎక్కువ. యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలు ప్రాచుర్యం పొందాయి. ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి 70 రైళ్లలో ప్రజలు తరలివచ్చారు. రూ.లక్షలు ఖర్చు పెట్టుకుని ఎన్ఆర్ఐలు వచ్చారు. అందరూ ఓటు వేయడంతో ఏపీ ఎన్నికల్లో సునామీ వచ్చింది. గతంలో ఏపీలో ఉన్న భూతాన్ని చూసి కంపెనీలు రాలేదు. రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కృషి చేస్తా” అని చంద్రబాబు తెలిపారు.

# మన దేశంలో గురువులకు ఎంతో ప్రాముఖ్యత

- వేదవ్యాసుని జయంతి సందర్భంగా గురుపూజ మహోత్సవం
- మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి
- విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ, జూలై 7 (ఆంధ్రపత్రిక) :** మనదేశంలో గురువులకు ఎంతో ప్రాముఖ్యత ఉందని వేదవ్యాసుని జయంతి సందర్భంగా గురుపూజ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్రీయ స్వయంసేవక్ (ఆర్ ఎస్ ఎస్) విజయవాడ మహా నగర్ సంఘ్ చాలక్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని పి.బి సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొని ప్రసంగించారు. మన దేశంలో గురువులకు ఇచ్చే ప్రాధాన్యత గురించి మాట్లాడుతూ వేదవ్యాస జయంతి రోజున గురుపూజ మహోత్సవాన్ని నిర్వహించడం గురువులకు ఇస్తున్న గౌరవాన్ని ఎమ్మెల్యే సుజనా చౌదరి వెల్లడించారు. మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని పురాణాలు ఇతిహాసాలు గురించి పిల్లలకు అవగాహన కల్పించాలని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఈ బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ గురుపూజ మహోత్సవ కార్యక్రమంలోకైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మన దేశం గొప్పతనాన్ని వివరించారు.హిందూ సాంప్రదాయాల గురించి విజయవాడ సహ ప్రాంత ప్రచారక్ జనార్ధన్ వివరించారు. ఆర్ఎస్ఎస్ విజయవాడ మహా నగర్ సంఘ్ చాలాక్ ఏ జి కృష్ణ ప్రసాద్, లైలా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ గోకరాజు రామరాజు, కేఎంవి ప్రాజెక్ట్స్ యరమాటి వెంకటేష్,సూర్యనారాయణ మూర్తి, శ్రీకాంత్, స్వయం సేవక్ లు పాల్గొన్నారు



ఒంగోలు లోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సినీ నటులు రఘుబాబు.

# ఎపిలో రైతులకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

అధికారంలో ఉన్న సమయంలో పంటల బీమాకు సంబంధించిన విధానాన్నే మరోసారి అనుసరించబోతోంది. పంటల బీమాకు వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విధానం కాకుండా గత విధానాన్ని అనుసరించాలంటూ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీచేశారు. ఈ విధానానికి సంబంధించి వ్యవసాయశాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. వైసీపీ హయాంలో రైతుల పంటల బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించింది. ఈక్రాప్ ద్వారా పంటలను నమోదుచేసి ప్రీమియం చెల్లిస్తూ వచ్చారు. ఈ విషయంలో తప్పులు జరిగాయని, సాంకేతిక కార ణాలతో చాలామంది రైతులకు బీమా అందలేదనేది తెలుగుదేశం పార్టీ ప్రధాన ఆరోపణగా ఉంది. ఈ నేపథ్యంలోనే పాత పంటల బీమా విధానాన్ని అనుసరించాలని సీఎం నిర్ణయించారు. వైసీపీ విధానాలవల్ల వ్యవసాయం భారంగా మారిందని, ప్రభుత్వ రాయితీలు, విధానాల ద్వారా సాగు ఖర్చు తగ్గించాలనే అభిప్రాయాన్ని సీఎం వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం గత పాలనలో జీరో బడ్జెట్ న్యాచురల్ ఫార్మింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఆ దిశగా ప్రస్తుత ప్రభుత్వం రైతులను ప్రోత్సహించబోతోంది. డ్రోన్లతో పురుగుమందులను పిచికారీ చేసే విధానంపై అధ్యయనం చేసి రైతులకు వాటిపై అవగాహన కల్పించనుంది. రైతుల భాగస్వామ్యంతోనే పంటల బీమా విధానాన్ని కొనసాగించనున్నారు. ఐఏఎస్ అధికారుల కూడా పొలాలకు వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడబోతున్నారు. 2014 నుంచి 2019 మధ్యలో నిర్వహించిన మట్టి పరీక్షలు మళ్లీ కొనసా గించబోతున్నారు. అలాగే రాయితీలద్వారా డ్రిప్పులు కూడా అందజేయనున్నారు.

# వాట్సప్‌లో ఫిర్యాదు..

**అమరావతి,జూలై 7 (ఆంధ్రపత్రిక) :** ఇంటర్ మార్కుల జాబితాలో దివ్యాంగ విద్యార్థుల సమస్య పరిష్కారానికి ప్రత్యేక జీవో విడుదల చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో దివ్యాంగుల కోటాలో 170వ ర్యాంకు సాధించిన విజయవాడకు చెందిన మారుతీ పృథ్వీ సత్యదేవ్.. ఇంటర్ సర్టిఫికెట్ అప్లోడ్ విషయంలో ఎదురైన సమస్యను వాట్సప్ ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సత్యదేవ్‌కు వచ్చిన ర్యాంకు ప్రకారం చెన్నయ్ ఐఐటీలో సీటు రావాల్సి ఉంది.అయితే, దివ్యాంగ విద్యార్థులకు మినహాయింపు పొందిన సబ్జెక్టుకు సంబంధించి సర్టిఫికెట్లో ఇంటర్ బోర్డు ఎప్పటి నుంచో అని మాత్రమే పేర్కొంటూ జారీ చేస్తున్నారు. డాక్యుమెంట్ వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా ఇంటర్మీడియట్ మెమో సర్టిఫికెట్ని అప్లోడ్ చేయగా... మెమోలో కేవలం నాలుగు సబ్జెక్టులు మాత్రమే ఉన్నాయని, మ్యాథ్స్ ఎ, మ్యాథ్స్ బిలను ఒకే సబ్జెక్ట్ గా పరిగణిస్తున్నామని, అందువల్ల ఇంటర్మీడియట్ పత్రాన్ని అంగీకరించబోమని సమాచారమిచ్చారు. దీనిపై సత్యదేవ్ ఐఐటి మద్రాసుని సంప్రదించగా, సెకండ్ లాంగ్వేజ్ సబ్జెక్టుకు సంబంధించిన సర్టిఫికెట్లో ఎఫ్ స్థానంలో నిర్దిష్ట సంఖ్యా విలువను కలిగి ఉంటేనే కళాశాలలో ప్రవేశానికి అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఈ విషయాన్ని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే స్పందించిన లోకేశ్ సంబంధిత విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగకుండా అవస రమైన చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి చొరవతో మొత్తం 25 మంది దివ్యాంగ విద్యార్థులకు దేశవ్యాప్తంగా పేరెన్నిక గన్న ఐఐటీ, ఎన్ఐటీ వంటి విద్యాసంస్థల్లో ప్రవేశాలు లభించాయి.

# రాష్ట్రానికి ప్రయోజనం కలిగేలా వ్యవహరించాలి

(మొదటిపేజీ తరువాయి)

మేరకు ఆదివారం ఆయన నివాసానికి పల్లా శ్రీనివాసరావు వెళ్లారు. దాదాపు గంటన్నర పాటు ఆత్మీయ సమావేశం జరిగింది. రాష్ట్రంలో జనసేన, తెలుగుదేశం పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం ద్వారా రాష్ట్రానికి అత్యంత ప్రయోజనం కలిగేలా వ్యవహరిం చాలని ఇరు పార్టీల నేతలు నిర్ణయించుకున్నట్టు సమాచారం. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పార్టీ శ్రేణుల్లో ఎక్కడా పొరపచ్చాలు లేకుండా నేతలు వ్యవహరించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రజలు రాక్షస పాలన అంతమొందించాలని కూటమికి ఇచ్చిన ఆదరణను మరింత పెంపొందించుకొని నిలబెట్టు కునేలా క్షేత్రస్థాయి లో వ్యవహరించాల్సిన అంశాలపై ఇరువురు నేతలు చర్చించినట్టు సమాచారం.

# చార్‌ధామ్ యాత్ర నిలిపివేత

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది.ఉత్తరాఖండ్ లోని గర్వాల్ ప్రాంతంలో నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. దీంతో చార్ధామ్ యాత్రను వాయిదా వేసినట్లు గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే తెలిపారు. వర్షాల కారణంగా చమోలీ జిల్లాలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఫలితంగా వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కర్ణప్రయాగ, గౌచర్ మధ్యలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై శనివారం ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్కు చెందిన ఇద్దరు వ్యక్తులు బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకుని బైక్‌పై తిరిగొస్తుండగా.. మార్గమధ్యంలో కొండచరియలు విరిగి పడ్డాయి. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. అదే రోజు రాంనగర్ లోని ఓ వంతెనకూలిపోయింది. రెడ్ అలర్ట్ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి అన్ని కలెక్టర్లను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని ఆదేశించారు.

# ఆరు ప్రాజెక్టులపై సీఎం రేవంత్ దృష్టి..



**హైదరాబాద్,జూలై 7 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత తొందరగా వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.గోదావరి బేసిన్‌లో ఉన్న నీలం వాగు, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.గోదావరి బేసిన్‌తో పాటు కృష్ణా బేసిన్‌లో అర్థాంతరంగా ఆగిపోయిన ? ప్రాజెక్టుల వివరాలపై ఇరిగేషన్? ఇంజనీర్ల నుంచి సీఎం ఆరా తీశారు. ఇప్పటికే చాలావరకు నిధులు ఖర్చుపెట్టి మధ్యలో వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను రైతులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఆయకట్టు భూములకు నీళ్లను పారించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గత ప్రభుత్వం పదేండ్లలో ప్రాజెక్టులన్నీ బ్యారేజీలు, పంప్ హౌజులకే పరిమితమయ్యాయన్నారు. మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టుకు నీటిని అందించే కాల్వలు నిర్మించకుండానే గత ప్రభుత్వం వదిలేసిందన్నారు.

# ‘ఎక్స్’లో వ్యాఖ్యలు..

## ఎంపీ మహువా మొయిత్రాపై ఢిల్లీలో కేసు



**న్యూఢిల్లీ,జూలై 7** తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రాపై తాజాగా మరో క్రిమినల్ కేసు నమోదైంది. జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) చీఫ్ రేఖాశర్మపై దూషణపూర్వక వ్యాఖ్యలు చేసినందుకుగాను మహువా మొయిత్రాపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎక్స్(ట్విటర్)లో తమపై చేసిన వ్యాఖ్యలకుగాను మహువా మీద మహిళా కమిషన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఇటీవల హత్రాస్ తొక్కిసలాట జరిగిన ప్రదేశాన్ని రేఖాశర్మ సందర్శించిన వీడియోపై మహువా మొయిత్రా ఎక్స్(ట్విటర్)లో వివాదాస్పద కామెంట్స్ చేశారు. ఆ వీడియోలో రేఖాశర్మకు ఆమె సహాయకుడు గొడుగు పట్టడంపై ఓ నెటిజన్ స్పందించారు. రేఖాశర్మ ఆమె గొడుగు ఆమె సొంతగా ఎందుకు పట్టుకోలేపోతున్నారని ఆ నెటిజన్ ప్రశ్నించారు.దీనికి రేఖాశర్మ ఆమె బాస్ పైజామా ఊడిపోకుండా పట్టుకునే పనిలో బిజీగా ఉండటం వల్లే గొడుగు పట్టుకోలేకపోతుందని మహువా వివాదాస్పద కామెంట్స్ పోస్ట్ చేశారు. మహువా మొయిత్రా గత లోక్‌సభలో తన ఎంపీ పదవి నుంచి సస్పెన్షన్‌కు గురై ఇటీవల జరిగిన ఎన్నికల్లో తిరిగి ఎంపీగా ఎన్నికైన విషయం తెలిసిందే.

# జగన్నాథుడి రథయాత్ర



(మొదటిపేజీ తరువాయి)

(చీపురుతో రథాల ముందు ఊడ్చడం) చేస్తారు. సాయంత్రం 4 గంటలకు రథాలకు సారథులు, అశ్వాలు అమర్చి తాళ్లు కడతారు. 5 గంటలకు తొలుత బలభద్రుని తాళధ్వజ రథం లాగుతారు. తర్వాత దేవీ సుభద్ర దర్పదళన్, చివరిగా పురుషోత్తముని నందిఘోష్ రథం తల్లి సన్నిధికి బయలుదేరుతుంది. భక్తజన ఘోషలో పూరీ బొడొదండోలో నందిఘోష్ రథంపై జగన్నాథుడు దర్శనమివ్వనున్నాడు. యాత్రను నిర్విఘ్నంగా జరిపించడానికి శ్రీక్షేత్ర యంత్రాంగం, ఒడిశా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేశాయి.



ఆషాఢ మాసం సందర్భంగా రెండవ రోజు ఆదివారం (నిన్న) ఇంద్రకీలాద్రిపై భక్తులు పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి అమ్మవారికి సారె సమర్పించారు. ఉత్సవాల సందర్భంగా వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అమ్మవారి ఆలయ పరిసరాలు అలంకిరించారు..











హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు వచ్చిన టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఘనస్వాగతం పలికిన తెలంగాణ టీడీపీ నేతలు, కార్యకర్తలు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం చంద్రబాబు నాయుడు..















# పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా



బాధితులకు అండగా నిలవాలి

ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి

వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు

విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఆవుల వెంకటేష్ (35)

**జగ్గయ్యపేట, జూలై 7 (ఆంధ్రపత్రిక):**ఎన్టీఆర్ జిల్లా బోదవాడలోని అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగా రంలో ప్రమాదం చోటు చేసుకుంది. సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలి 20 మంది కార్మికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను బిహార్, యూపీ, మధ్యప్రదేశ్ వాసులుగా గుర్తించారు. జగ్గయ్యపేట, విజయవాడ ఆసుపత్రుల్లో వారికి చికిత్స అందిస్తున్నారు. విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆవుల వెంకటేష్ (35) మృతి చెందారని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

**సీఎం చంద్రబాబు స్పందన:** ఎన్టీఆర్ జిల్లాలోని అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలో బాయిలర్ పేలిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను అడిగి వివరాలు తెలుసుకు న్నారు. బాధితులకు అండగా నిలవాలని ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. క్షతగాత్రులకు అందుతు న్న వైద్యంపై సీఎంఓ అధికారులతో మాట్లాడి తెలుసుకున్న చంద్రబాబు.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఘటనకు గల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు కంపెనీ నుంచి పరిహారం అందేలా చూడడంతో పాటు ప్రభుత్వం నుంచి కూడా సాయం అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు.

**ఘటనపై స్పందించిన మంత్రి సుభాష్:**

సిమెంట్ పరిశ్రమలో పేలుడు ఘటనపై కార్మికశాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ స్పందించారు. ప్రీ హీటర్ లోపంతోనే పేలుడు జరిగినట్లు తెలిసిందని చెప్పారు. దాన్ని జాగ్రత్తగా నిర్వహించడంలో సంస్థ విఫలమైందన్నారు. ప్రమాద ఘటనపై నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు.



# సీఎం ఇంటిచుట్టూ చక్కర్లు

**హైదరాబాద్,జూలై 7 (ఆంధ్రపత్రిక):** ఏపీ సీఎం చంద్రబాబును కలిసేందుకు ఆ రాష్ట్ర మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు యత్నించారు. అపాయింట్మెంట్ లేదని సీఎంవో అధికారులు చెప్పినా హైదరాబాద్‌లోని సీఎం ఇంటిచుట్టూ చక్కర్లు కొట్టారు. ఆదివారం పీఎస్ ఆర్ ఆంజనేయులు రెండుసార్లు అక్కడికి వెళ్లారు. అపాయింట్మెంట్ లేకపోవడంతో సీఎం ఇంటి గేటు దగ్గరే పీఎస్ఆర్‌ను భద్రతా సిబ్బంది వెనక్కి పంపారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహ రించారనే ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఎన్నికల విధుల్లో అవకతవకలకు పాల్పడ్డారని పీఎస్ఆర్‌ను ఎన్నికల సంఘం (ఈసీ) తప్పిం చింది. ఆ తర్వాత అనధికారికంగా కూడా వైకాపా కోసం పనిచేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి.

# ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్‌కి సత్కారం

## సత్కరించిన నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు



**నూజివీడు, జూలై 7 (ఆంధ్రపత్రిక):**మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జనసేన పార్టీ తరుపున ఎమ్మెల్సీగా ఎన్నికయిన పిడుగు హరిప్రసాద్‌ని కలసి శుభాకాంక్షలు తెలియచేసి సత్కరించటం జరిగింది. నియోజకవర్గ పలు విషయాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ నూజివీడు మండల అధ్యక్షుడు యర్రంశెట్టి రాము నూజివీడు నాయకులు ముమ్మలనేని సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'నిజం గెలవాలి' కార్యక్రమం ప్రజలపై ప్రభావం చూపింది

## తెలుగుదేశం పార్టీ జాతీయ మీడియా కమిటీ మాజీ చైర్మన్ ఎల్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్

**హైదరాబాద్, జూలై 7 (ఆంధ్రపత్రిక):** ఇటీవలి ఎన్నికల్లో ఆంధ్రప్ర దేశ్‌లో కూటమి అఖండ విజయం వెనక టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కృషి ఎంతో ఉందని టీడీపీ జాతీయ మీడియా కమిటీ మాజీ చైర్మన్ ఎల్.వి.ఎస్. ఆర్.కె. ప్రసాద్ పేర్కొన్నారు. కూటమి విజయం సందర్భంగా నారా భువనేశ్వరితో ప్రసాద్ సమావేశమై విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనేశ్వరి సారథ్యంలో చేపట్టిన 'నిజం గెలవాలి' కార్యక్రమం రాష్ట్ర ప్రజలపై ప్రభావం చూపించిందన్నారు.






ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నగర విభాగం సమావేశం దృశ్యం.

ఆంధ్రపత్రిక ఫొటో: సిహెచ్.విజయభాస్కర్

# గత ప్రభుత్వం ఉపాధ్యాయ వృత్తిని పట్టించుకోలేదు

## రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

**అనకాపల్లి,జూలై 7 (ఆంధ్రపత్రిక):**నాడు – నేడు పనులతో ఉపాధ్యాయ వృత్తినే అవమానపరిచిన ప్రభుత్వానికి స్వస్తి పలికారని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం ఉదయం నూకాంబిక దేవస్థాన సమీపంలో గల సత్యా గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన పిఆర్‌టియు ప్రతిభకు పుష్కార కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గురువులకి ఎప్పుడు గౌరవం ఉంటుంది రాష్ట్రపతి కూడా గురువులకు గౌరవాన్ని ఇస్తారని అందుకే ఈ వృత్తి ఎంతో గొప్పదని అటువంటి వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులను గత ప్రభుత్వం అనేక రకాల ఇబ్బందులు పెట్టిందని అందుకే చర్మగీతం పాడారని అన్నారు. సిపిఎస్ రద్దు విషయమై అవగాహన లేని హామీ ఇచ్చి నెరవేర్చలేకపోయారని ఉపాధ్యాయ ఉద్యమాల్లో అనేక కేసులను తొలగించమని ఎప్పటికే రిప్రజెంటేషన్ వచ్చిందని అలాగే నాపై కూడా 28 కేసులు, ఇతర టీచర్ సమస్యలు ఉన్నాయి. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడులు మాట్లాడుతూ గత ప్రభుత్వం టీచర్లను తొలగించి వాలంటీర్లను నియమించి పాఠాలు చెప్పే ప్రయత్నం చేసిందని అందుకే తగిన గుణపాఠం చేశారన్నారు. రాష్ట్రంలో త్రిబుల్ ఇంజన్ పార్టీ కొనసాగుతుందని అందరికీ న్యాయం జరుగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించనున్నారని అన్నారు. భారత ప్రజాస్వామ్యంలో ఏ స్థాయిలో ఉన్న విద్యా వ్యవస్థకు ఒక ప్రాధాన్యత ఉందని అందుకే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణకి అంత ప్రాధాన్యత ఉందన్నారు. అంతే ప్రాధాన్యత హోం మంత్రి అనితకు కూడా లభిస్తుంది అన్నారు.



Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com